ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 13-04-2024 | సంపుటి: 17 | సంచిక: 33 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799
శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).
Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రజాశాంతి పార్టీకి గుర్తు కేటాయింపు

**కుండ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం**



న్యూఢిల్లీ,ఏప్రిల్12: తమ పార్టీకి ఎన్నికల సంఘం 'కుండ' గుర్తు కేటాయించినట్టు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పేర్కొన్నారు. విశాఖలోని రైల్వే న్యూ కాలనీలో గల పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా మిగతా 2లో..

## వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

**పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కేసీఆర్**



హైదరాబాద్,ఏప్రిల్12: అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడిన బీఆర్ఎస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో మిగతా 2లో..

# కవితకు మరోమారు చుక్కెదురు

**సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్**

## తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు

## కవితకు మూడురోజుల సిబిఐ కస్టడీ



న్యూఢిల్లీ,ఏప్రిల్12: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పాత్రకు సంబంధించిన కీలక విషయాలను సీబీఐ బహిర్గతం చేసింది. మిగతా 2లో..

# ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

రైతులను మోసంచేస్తే కఠినంగా వ్యవహరిస్తాం

మంచినీటి సరఫరాలో నియంత్రణ పాటించాలి

ఎక్కడిక్కడ అధికారులు సత్వరచర్యలు తీసుకోవాలి

**ధరలు తగ్గించి, తరుగు పేరుతో మోసంచేస్తే చర్యలు**

**సాగర్ డెడ్‌స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి**

## సింగూరు జలాలను కూడా వినియోగించుకోవాలి

## ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు





హైదరాబాద్,ఏప్రిల్12: రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పాఉట, వారిని మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అధికారులకు పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారిపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు.. బస్తీలకు తక్కువ నీరు విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలని సూచించారు. సింగూరు నుంచి నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మిగతా 2లో..

# చంపితే సింహాన్నే చంపుతా..

**పిల్లులను, కుక్కలను చంపను**

**రజత్‌శర్మ అదాలత్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు**

హైదరాబాద్,ఏప్రిల్12: తాను పిల్లులను, కుక్కలను చంపనని, చంపితే సింహాన్నే చంపుతానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండియా టివిలో నిర్వహించే ఫేమస్ టాక్ షో 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ఢిల్లీకి వెళ్లిన ఆయన ఈ కార్యక్రమంలో పలు విషయాలను పంచుకున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను సిఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. కెసిఆర్ సర్కారు మిమ్మల్ని జైలులో వేసినందుకు రివేంజ్ తీసుకుంటున్నారా అని 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో యాంకర్ రజత్ శర్మ అడిగిన ప్రశ్నకు సిఎం రేవంత్ బదులిస్తూ రివేంజ్ ఇంకా స్టార్టే కాలేదని సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ నేతలు తరచూ అంటున్నారు సింహం లోపల ఉంది, బయటకు వస్తుంది అప్పుడు చూడండి అంటున్నారుగా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించగా, రమ్మనండి పిస్టోల్‌తో రెడీగా ఉన్నాం, ఒక్క తూటాతో అయిపోతుందని సిఎం రేవంత్ ఘాటుగా రిప్లై ఇచ్చారు.

## మీ పార్టీ మాట తప్పింది..

పొన్నం గాంధీభవన్ వద్ద దీక్ష చేయాలి

పొన్నం ప్రభాకర్ దీక్షపై బండి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్12: మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌లపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ విరుచుకుపడ్డారు. పొన్నం.. మీ పార్టీ మాట తప్పినందుకు గాంధీభవన్ వద్ద దీక్ష చెయ్యి.. కేసీఆర్ 10 ఏళ్లపాటు అరిగోస పెట్టినందుకు తెలంగాణ భవన్ వద్ద దీక్ష చెయ్యి.. 80 కోట్ల మంది మిగతా 2లో..



# గత పదేళ్లుగా దేశాభివృద్ధికే అంకితమయ్యాం

**అవినీతి నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చాం**

దర్యాప్తు సంస్థల దుర్వినియోగం సత్యదూరం

రాజకీయనేతల విచారణ కేసులు 3శాతం మాత్రమే

ప్రధాని మోడీ స్పష్టీకరణ

త్వరలోనే జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదా పునరుద్ధరణ

60 ఏళ్లుగా కాశ్మీర్‌ను పీడిస్తున్న సమస్యను దూరం చేసాం

బుజ్జగింపు రాజకీయాల్లో కాంగ్రెస్ కూటమి

కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఏప్రిల్12: లోక్‌సభలో భాజపా వరుసగా రెండుసార్లు మెజార్టీని సాధించి ఏర్పాటు చేసిన తమ ప్రభుత్వం ఈ దేశాభివృద్ధి కోసమే ఉపయోగించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ, అంతకుముందు కాంగ్రెస్ మాత్రం దశాబ్దాల పాటు తమకున్న మెజార్టీతో ఓ కుటుంబాన్ని బలోపేతం చేసిందని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో వరుసగా మూడోసారి మిగతా 2లో..

## ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత

**48 గంటల్లో నేరుగా ఇజ్రాయెల్ పై దాడి చేసే అవకాశం**

**ఇరాన్ సుప్రీం లీడర్ సలహాదారు ప్రకటన**

హమాస్,ఏప్రిల్12: హమాస్–ఇజ్రాయెల్ మధ్యం యుద్ధం మరింత ఉద్రిక్తంగా మారనుంది. రానున్న 48 గంటల్లో నేరుగా ఇజ్రాయెల్ పై దాడి చేసే అవకాశం ఉందని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలా ఖమేనీ సలహాదారు ప్రకటించారు. ఈ నేపథ్యంలో భారత ప్రజలకు కేంద్ర విదేశాంగ మంత్రి కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే రెండు రోజుల్లో ఇరాన్ ఇజ్రాయెల్ పై మెరుపు దాడులకు దిగనుందని వాల్ స్ట్రీట్ జర్నల్ మిగతా 2లో..

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై ఐరాసా కీలక నిర్ణయం

**త్వరలో స్విట్జర్లాండ్‌లో అత్యున్నత స్థాయి భేటీ**

**భారత్‌ను ఆహ్వానించిన ఐక్యరాజ్య సమితి**

న్యూఢిల్లీ,ఏప్రిల్12: గత రెండేళ్లుగా రష్యా-ఉక్రెయిన్ మధ్య భీకరమైన యుద్ధం సాగుతోంది. ఇప్పటికే డ్రోన్, వైమానిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే వేలాది ఇళ్లలు మిగతా 2లో..

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

**ఫస్టియర్‌లో 67 శాతం..సెకండ్‌లో 78 శాతం ఉత్తీర్ణత**

**84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానం**

**81శాతంతో గుంటూరు, 79శాతంతో ఎన్టీఆర్ జిల్లా**

**ఫెయిలయిన వారికి మేలోనే సప్లిమెంటరీ పరీక్షలు**

**అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందవద్దన్న బోర్డు కార్యదర్శి**

అమరావతి,ఏప్రిల్12: ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలువిడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81 శాతంతో గుంటూరు, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో మిగతా 3లో..

# దేశం బాగుండాలంటే మోడీని గెలిపించాలి

కరోనా నుంచి మనల్ని ఆదుకున్నాం

ఉచిత బియ్యం మరో ఐదేళ్లు ఇస్తాం

పేదలకు ఎల్పీజీ సిలిండర్లు ఇస్తుంది బీజేపీనే

బీజేపీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి

ఈ నెల 19న కిషన్ రెడ్డి నామినేషన్

హాజరుకానున్న కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



హైదరాబాద్,ఏప్రిల్12: దేశానికి సంబంధించిన ఎన్నికలు వచ్చేనెల జరగనున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి తెలిపారు.ఇవి దేశానికి ఎవరు ప్రధాని కావాలి, ఎవరు పరిపాలించాలి అని నిర్ణయించే ఎన్నికలని ఆయన వెల్లడించారు. మన దేశ, మన పిల్లల భవిష్యత్తు కోసం మోడీ లాంటి నేత కావాలన్నారు. ఆయన సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో ప్రచారం నిర్వహించారు. కరోనా నుంచి మనల్ని ఆదుకున్నారు మోడీ.. ఉచిత బియ్యం మరో ఐదేళ్లు ఇస్తామని మోడీ చెప్పారన్నారు. పేదలకు ఎల్పీజీ సిలిండర్లు ఇస్తుంది మోడీనేనని ఆయన అన్నారు. పొదుపు సంఘాలకు డిపాజిట్లు లేకుండా 20 లక్షల లోన్లు ఇస్తున్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ తీసుకువచ్చి పేదలకు వైద్యాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. మోడీ వచ్చారు కాబట్టి అయోధ్యలో మిగతా 2లో..

# తెలంగాణకు 8.5.. ఏపీకి 5.5 టీఎంసీలు

## ఇరు రాష్ట్రాలకు 14 టీఎంసీలు కేటాయింపు

## సాగర్ జలాలపై కేఆర్ఎంబీ కీలక నిర్ణయం

## వేసవి కాలంలో తాగు నీటి కోసం నీటి కేటాయింపు



హైదరాబాద్,ఏప్రిల్12: వేసవి కాలంలో తాగు నీటి కోసం నీటి కేటాయింపు అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు చర్చించాయి. ఈ నీటి కేటాయింపులపై కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశమైంది. నాగార్జున సాగర్ లోని 14 టీఎంసీలను ఇరు రాష్ట్రాలకు ఈ కమిటీల కేటాయించింది. తెలంగాణకు 8.5 టీఎంసీలు, ఏపీకి 5.5 టీఎంసీల నీటిని కేఆర్ఎంబీ కమిటీ కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో కేఆర్ఎంబీ త్రిసభ్య కమీటీ మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. మే నెలలో కేఆర్ఎంబీ మరోసారి ఈ కేటాయింపుల విషయంలో సమావేశం కావాలని నిర్ణయం తీసుకుంది. ఈ కేటాయింపులపై చర్చించేందుకు త్రిసభ్య కమిటీ హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ జలసౌధలో నిర్వహించారు. తమకు మరో ఐదు టీఎంసీల మిగులు ఉందని, తెలంగాణకు అదనంగా 7 టీఎంసీల నీటిని వినియోగించుకొందని ఏపీ ఈఎన్సీ పేర్కొంది. సాగర్ నుంచి వెంటనే తమకు రావాల్సిన 5 టీఎంసీల నీటిని ఇవ్వాలని ఏపీ డిమాండ్ చేసింది.

## భాజపాకి ఓటు అడిగే హక్కులేదు

**ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు**

**చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి**

**తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్**

**14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం**

హైదరాబాద్,ఏప్రిల్12: రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ మిగతా 3లో..

# సంపాదకీయం

## ఎండలతో నేతల హైరానా !

లోక్‌సభ ఎన్నికలు అన్ని పార్టీలకు దడ పుట్టిస్తున్నాయి. ఓ వైపు ఎండ వేడిమి.. మరోవైపు ప్రచార వేడితో అభ్యర్థులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అనేక సమస్యలను నేతల ముందుంచి ప్రజలు నిలదీస్తున్నారు. నేతలు కూడా హామీలు గుప్పించి, ప్రజలను బుట్టలో వేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అన్ని పార్టీల నేతలు ఒకరిని మించి ఒకరు నగదు బదిలీ పథకాలపై ఉదారహామీలు ఇస్తున్నారు. ఇలా హామీలతో చల్లని వరాలు ఇస్తున్న నేతలు ఎండల వేడిమికి బెంబేలెత్తి పోతున్నారు. ఎందుకంటే ..ఎండయినా ప్రచారం చేయాల్సిందే. ప్రజలను కలవాల్సిందే. వారు చెప్పే బాధలు వినాల్సిందే. ఈ క్రమంలో కార్యకర్తలను ఎండలో తిప్పడానికి నానా కష్టాలతో పాటు, ఆర్థికంగా కూడా ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. కార్యకర్తలను ఎండలో తిప్పాలంటే పలురకాలుగా ఖర్చు చేయాల్సి వస్తోంది. దేశం అంతా ఎండల వేడి తీవ్రం అవుతున్న వేళ అన్ని పార్టీలు ప్రచారంలో నానా ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల అభ్యర్థులు ఉదయం 10 గంటలు, సాయంత్రి నాలుగు తరవాత సమయాన్ని ఎంచుకుని ప్రచారంలోకి వెళుతున్నారు. ఒక్కో రాష్ట్రంలో పోలింగ్ తేదీలు ఒక్కో రకంగా ఉన్నాయి. ఉమ్మడి ఎపిలో మే 13న పోలింగ్ ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ఇప్పటికీ ముమ్మరం చేశాయి. అయితే భానుడి ఉగ్రరూపంతో కార్యకర్తలు కలిసి రావడం లేదు. జనసమీకరణ చేయడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం కష్టతరమవుతోందని అభ్యర్థులు వాపోతున్నారు. లోక్‌సభ,అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రధాన పార్టీలు బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాయి. భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతు న్నాయి. ఉత్తర, దక్షిణం అన్న తేడా లేకుండా ఎండలు మండుతున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 3, 4 డిగ్రీలు అధికంగా నమోదవుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎండ తీవ్రతకు తోడు కొన్నిరోజులుగా వడగాలులు కూడా వీస్తుండడంతో ప్రజలు తీవ్ర అస్వస్థతకు లోనవుతున్నారు. మండుతున్న ఎండల బారి నుంచి తప్పించుకొని ప్రచారం చేయడం కష్టతరం అవుతోందని అభ్యర్థులతో పాటు వారి అనుచరులు కూడా వాపోతున్నారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 10లోపు ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించు కుంటున్నారు.అయితే, నిర్ణీత సమయం పెట్టుకొని ప్రచారం నిర్వహించడం ద్వారా ఆశించిన ఓట్లు వస్తాయో లేదోనని అభ్యర్థులు గుబులు చెందుతున్నారు. నిప్పులు కక్కుతున్న భానుడి బారి నుంచి నుంచి తప్పించు కొని ప్రచారం నిర్వహించడం కష్టంగా మారిన నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియాపై ఆధారపడుతున్నారు. వేడి తక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళల్లో సుడిగాలి పర్యటన చేయడంతో పాటు ఆయా ప్రాంతాల్లో చేసిన ప్రచారాన్ని పార్టీలతోపాటు తాము సొంతంగా ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా టీమ్‌ల ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎస్‌ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు పంపుతు న్నారు. పోలింగ్ జరిగే వరకు పోటీలో ఉండే అభ్యర్థులు అగ్ని పరీక్షను ఎదుర్కోక తప్పేలా లేదు. దీనికి ప్రత్యమ్నాయం కూడా లేదనే చెప్పాలి. ఎండలని చెప్పి ఇంట్లో ఉంటే ఓటర్లు పట్టించుకోరు. ఇటీవల జనసేన నేత పవన్ కళ్యాణ్ ఎండల్లో తిరిగి తీవ్ర జ్వరానికి గురయ్యారు. కొన్నిరోజులు విశ్రాంతి తీసుకు న్నాక మళ్లీ ప్రచారంలోకి దిగారు. పార్లమెంట్ ఎన్నికల్లో తలపడుతున్న ఈ ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వాన్ని ప్రారంభించి, స్పీడ్ పెంచారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు గెల్చుకుని కాంగ్రెస్ అధికారం కైవసం చేసుకోవడంతో ఆ పార్టీలో జోష్ కనిపిస్తున్నది. ఇదే ఊపును పార్లమెంట్ ఎన్నికల్లో కొనసాగించాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతున్నది. ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించి క్షేత్రస్థాయిలో పర్యటనలు సాగిస్తున్నది. ఇకపోతే అనేకానేక సమస్యలు ఆయా పార్టీల ముందున్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య, విపరీతంగా పెరుగుతున్న ధరల ప్రభావం రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కనిపించబోతున్నదనే చెప్పాలి. బీజేపీ విజయావకాశాలపై ఈ రెండు అంశాలు గట్టిగానే దెబ్బతీస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి ప్రధానంగా యువత నిరుద్యోగ సమస్యలను పరిగణనలోకి తీసుకుంటారని తెల్లమవుతోంది. ధరల పెరుగుదల అంశం ముఖ్యమైనదని గృహిణులు పేర్కొంటున్నారు. అంటే, మొత్తం ఓటర్లలో దాదాపు 50 శాతం మంది ఈ రెండు అంశాల ఆధారంగానే ఓటు వేయబోతున్నారని ఈ సర్వే పేర్కొన్నది. పదేండ్లుగా కేంద్రంలో, పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి నిరుద్యోగం, ధరల పెరుగుదల అంశాలపై పెద్దగా స్పందించడం లేదు. ఈ రెండు విషయాల్లో ఓటర్ల అసంతృప్తి బీజేపీకి ఇబ్బందికరంగా మారవచ్చు. ధరల పెరుగుదలకు కేంద్రమే కారణమని 26 శాతం మంది భావిస్తుండగా, 12 శాతం మంది మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలే కారణంగా చెప్తున్నారు. 56 శాతం మంది రెండూ కారణమంటున్నారు. ఇకపోతే అభివృద్ధిని ప్రధాన అంశంగా పరిగణించి ఓటు వేస్తామని కొంతమంది అభిప్రాయపడ్డారు. గత ఐదేండ్లలో అభివృద్ధి ఎలా జరిగిందని గమనించి ఓటేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మాత్రం అసలు అభివృద్ధి జరగలేదని పేర్కొంటున్నారు. అయితే తమ విధానాలే తమకు ఓట్లు కురిపిస్తుందని బీజేపీ ఎంతగానో ఆశలు పెట్టుకున్నది. అయోధ్యలో రామమందిర నిర్మాణం అంశాన్ని ఓటు వేయడానికి ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటారని భావిస్తోంది. మొత్తంగా ఈ ఎండల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చారా లేదా అన్నది కూడా చర్చగా మారుతోంది. ఈ క్రమంలో ఎండాకాం ఎన్నికలు అందరికీ ఇబ్బందిగానే పరిణమించాయి.

## సైబర్ నేరాలలో రష్యా అగ్రస్థానం

### 10వ స్థానంలో భారత్
### వరల్డ్ సైబర్ క్రైమ్ ఇండెక్స్ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్12: పెరుగుతున్న సైబర్ క్రైమ్, సైబర్ నేరాలు మోసాలపై సర్వే ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రపంచ వ్యాప్తంగా సైబర్ క్రైమ్ నిపుణులు ఓ సర్వే నిర్వహించగా.. సైబర్ నేరాల విషయంలో రష్యా అగ్రస్థానంలో ఉండగా.. భారతదేశం సైబర్ నేరాలలో 10వ స్థానంలో ఉంది. ఇక్కడ ముందుగునే రుసుములు చెల్లింపులు జరిపించడం చేసే మోసాలు ఎక్కువగా జరగుతున్నాయని తాజా అధ్యనంలో వెల్లడైంది.




అంతర్జాతీయ పరిశోధకుల బృందం 'వరల్డ్ సైబర్ క్రైమ్ ఇండెక్స్'ని విడుదల చేసింది. ఇది దాదాపు 100 దేశాలపై పరిశీలన చేస్తుంది. క్రెడిట్ కార్డ్ దొంగతనం, స్కామ్‌లతో సహా అనేక రకాల సైబర్ నేరాల ప్రకారం కీలక హాట్‌స్పాట్‌లను గుర్తిస్తుంది. ఇందులో వివిధ విభాగాల్లో సైబర్ నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించింది. ఈ సర్వే ద్వారా పరిశోధకులు, వర్చువల్ ప్రపంచంలోని ప్రధాన నేరాలను పరిగణలోకి తీసుకోవాలని సైబర్ నేరాలు ఎక్కువగా ఏ దేశాల్లో జరుగుతున్నాయో ఆ దేశాల పేర్లను ఇవ్వాలని ప్రపంచ పరిశోధకులు నిపుణులకు సూచించారు. పరిశోధకులు గుర్తించిన కీలక వర్గాలు %--% మాల్వేర్ వంటి సాంకేతక ఉత్పత్తులు, సైబర్ దాడులు, రాన్సమ్ వేర్ దోపిడీ, హ్యాకింగ్, డేటా , జాయింట్ ఖాతాలు, క్రెడిట్ కార్డ్‌లతో సహా గుర్తింపు దొంగతనం వంటి సాంకేతిక ఉత్పత్తులు , సేవలు, ముందస్తు రుసుము మోసం వంటి మోసాలు, చట్టవిరుద్ధమైన వర్చువల్ కరెన్సీ కూడిన మనీలాండరింగ్ ఉన్నాయి. తాజా పరిశోధనలో గుర్తించిన అంశాలు ఇవే.. టాప్ 10 దేశాల్లో.. రష్యా అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఉక్రెయిన్, చైనా, అమెరికా, నైజీరియా, రొమేనియా ఉన్నాయి. పరిశోధన ప్రకారం, ఉత్తర కొరియా ఏడవ స్థానంలో ఉండగా, %ఖఖ% , బ్రెజిల్ వరుసగా ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో ఉన్నాయి. ఒక్కో సైబర్ క్రైమ్ కేటగిరీ కింద టాప్ టెన్ దేశాల్లో మొదటి ఆరు దేశాలు ఒక మోస్తారు స్థాయి సైబర్ క్రైమ్ రకాల్లో ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మిగతా దేశాలు మాత్రం అటు హైటెక్, ఇటు లోటెక్ నేరాల్లోను దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ఇదిలా ఉంటే భారత్ లో కూడా సైబర్ నేరాలు జరుగుతున్నాయి. మన దేశం సమతుల్య హబ్ గా ఉంది. ఇక్కడ ఓ మోస్తారు స్థాయి సాంకేతిక నేరాలు చోటు చేసుకున్నాయి. రొమేనియా ,యూకే లో మాత్రం హైటెక్, లోటెక్ నేరాలు జరుగుతున్నాయి.

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయస్థానం, 84 శాతంతో విశాఖ జిల్లాకు తృతీయస్థానంలో నిలిచింది. ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 20 వరకు జరిగిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 5,17,617, ద్వితీయ సంవత్సరం 5,35,056 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వీరిలో 9,99,698 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన 22 రోజుల వ్యవధిలోనే ఫలితాలను విడుదల చేశారు. ఫస్టియర్ ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. సెకండియర్ ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మేలోనే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు రెగ్యులర్ లో పాస్ అయ్యారా.?, సప్లిమెంటరీలో పాస్ అయ్యారా.? వంటివి మార్కుల జాబితాలో ఏమీ వివరాలు ఉండవని.. విద్యార్థులు కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్షణికావేశానికి లోను కావద్దని అన్నారు. ఇంటర్ పేపర్ల మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించినట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు మార్కులపై ఏమైనా అనుమానాలు ఉంటే రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని సూచించారు. అనంతరం ఆ పక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే, సప్లిమెంటరీ, ఇంప్రూవ్ మెంట్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని వివరించారు. ఫీజు వివరాలు, పరీక్షల టైం టేబుల్ వివరాలు అన్నీ అధికారిక వెబ్ సైట్స్ లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.




ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసు కోవచ్చు. పరీక్షలు పూర్తయిన 22 రోజుల్లోనే రికార్డుస్థాయిలో ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించడం విశేషం. ఫలితాల్లో ఎప్పటిలాగా కృష్ణా జిల్లా 84 శాతంతో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. గుంటూరు జిల్లా 81 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో, 79 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,559 సెంటర్లలో మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మార్చి 1 నుంచి 19 వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మార్చి 2 నుంచి 20 వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

## భాజపాకి ఓటు అడిగే హక్కులేదు

మొదటిపేజీ తరువాయి..

దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, తెలంగాణ అమరవీరులను అవమానించిందని విమర్శించారు. భాజపా, భారాస కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలావుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షకు పూనుకున్నారు. ఏప్రిల్ 14న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలపై పొన్నం దీక్ష చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో దీక్షకు దిగనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇచ్చిన వాళ్ళనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. 'మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడుతాం' అని అన్నారు. పదేండ్లు మంత్రిగా ఉన్న హరీష్ రావు బుద్ధి ఉండే మాట్లాడుతున్నాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడడంపై మోదీ అవహేళన చేశారని.. తెలంగాణ అమరులను ప్రధాని తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి ఏం హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ' తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్పా మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐలతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫోటో పక్కన మోదీ ఫోటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం తప్పన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధినేత కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు నార్త్ ఇండియాలో ఎలా ఆదుకుంటున్నారో సౌత్ ఇండియాలో కూడా అలాగే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'మిషన్ కాకతీయ నీళ్ళు మొత్తం ఎటు పోయాయి? మేం తాగినమా, మీరు తాగారా?' అంటూ ప్రశ్నలు సంధించారు. గుర్తింపు కోసమే కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి



మొదటిపేజీ తరువాయి..

ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిం చాలని సూచించారు. కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కళ్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల పక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి.

సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలన్నారు. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు.

తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు.

## ఎపిలోనూ ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు

**లోకేశ్ పోన్ ట్యాప్ అయిందంటూ టిడిపి ఆందోళన ఇసికి ఫిర్యాదు చేసిన పార్టీ నేతలు**

అమరావతి,ఏప్రిల్12 : ఫోన్ ట్యాపింగ్ అంశం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు రేపుతోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని టిడిపి ఆరోపిస్తోంది. దాంతో సీఎం జగన్‌పై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ ఆదేశాలతో ప్రతిపక్ష నేతల ఫోన్లను అధికారులు ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. టీడీపీ ముఖ్య నేత నారా లోకేష్ ఐ ఫోన్ వాడుతుంటారు. ఆయన మొబైల్ ట్యాపింగ్ అయినట్టు అలర్ట్ మెసేజ్ వచ్చింది. ట్యాపింగ్ అంశాన్ని యాపిల్ సంస్థ సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టారు. తన మొబైల్ ట్యాపింగ్ అయ్యిందని లోకేశ్ స్పష్టం చేశారు. విపక్ష నేతలే కాదు ఎన్నికల అధికారుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు మాజీమంత్రి దేవినేని ఉమ. సీఎం జగన్ ఆదేశాలతో అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ 175 నియోజకవర్గాల్లో ఉన్న ప్రతిపక్ష నేతల మొబైల్స్ ట్యాప్ చేస్తున్నారని వివరించారు. సీఎం జగన్ ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని దేవినేని ఉమ అన్నారు. డీజీపీ నిర్దేశరలో ట్యాపింగ్ జరుగుతుందని.. అడిషనల్ డీజీ, డీఎస్పీలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై సీఎం జగన్ సమాధానం చెప్పాలని ఉమ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. ట్యాపింగ్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ నేత కనకమేడల రవీంద్ర ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో చేసిన దోపిడీపై సీఎం జగన్‌కు భయం పట్టుకుందని దేవినేని ఉమ ఆరోపించారు. అందుకోసమే ప్రజల వ్యక్తిగత జీవితాల్లో తొంగి చూస్తున్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, సీఎంవో అదనపు కార్యదర్శి ధనుంజయ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై పార్టీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా మహేశ్వరరావు స్పందించారు. ఒంగోలులో టీడీపీ నేతలపై దాడి అంశాలపై అదనపు సీఈఓ కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో చాలామంది పోలీసు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వర్ల రామయ్య ÷ర్ అయ్యారు. పోలీసులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మార్పు రావడం లేదన్నారు. పోలీసులు మాన్యువల్ ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేకు పోలీసులు సెల్యూట్ చేయడం ప్రోటోకాల్ అవుతుంది కానీ ఎమ్మెల్యే కుమారుడు, భార్య, కుటుంబ సభ్యులకు సెల్యూట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కుమారుడి కారు డోరు సీఐ భక్తవత్సల్య రెడ్డి తీయడం ఏంటని నిలదీశారు. ఇలాంటి అధికారుల వల్లే పోలీసు వ్యవస్థ భ్రష్టుపడుతోందని సీఐ భక్తవత్సల్య రెడ్డిపై ఫిర్యాదు చేశాం. ఎన్నికల విధులకు ఆయన అర్హుడు కాదు. జైలులో ఉన్నవారిపై కేసులు పెట్టారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై అదనపు సీఈఓకు ఫిర్యాదు చేశాం. పోలీసులపై ఫిర్యాదు చేద్దామంటే డీజీపీ అపాయింట్మెంట్ దొరకడం లేదు. ఆయన సీఎంకు జవాబుదారీ కాదు. రాష్ట్ర ప్రజలందరికి జవాబుదారీ. పులివెందుల నుండి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న బీటెక్ రవికి గన్ మెన్ లు ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ఆయన ప్రాణాలకు ముప్పు లేదని ఎస్పీ రిపోర్ట్ ఇచ్చారు.

## వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

మొదటిపేజీ తరువాయి..

అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్య ర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుని పునర్ వైభవాన్ని చాటుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా నాన్చుతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి విషయంలో పార్టీ కీలక నిర్ణయం వెల్లడించింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్



సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీకి విధేయుడిగా అధినేత తో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు పార్టీ నేతలతో చర్చించిన అనంతరం సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా అనూహ్యంగా ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కేటీఆర్, హరీశ్‌రావు సేకరించి ఓ నిర్ణయానికి వచ్చారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ టికెట్ ను తాటి కొండ రాజయ్య కూడా ఆశించారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు కూడా వెళ్లారు. రాజయ్యకు టికెట్ కన్ఫర్మ్ అని అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో సుధీర్ కుమార్ ను కన్ఫర్మ్ చేసి ట్విస్ట్ ఇచ్చారు కేసీఆర్. వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి కడియం కావ్య పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి ఆరూరి రమేష్ పోటీచేస్తున్నారు.

## ప్రజాశాంతి పార్టీకి గుర్తు కేటాయింపు

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీకి కుండ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం అధికారులు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. కుండలు తయారు చేసే కుమ్మరి మాదిరిగానే తాను కూడా ప్రజలు జీవితాలు తీర్చి దిద్దుతామన్నారు. ఫ్యాన్లకు ఉరి వేసుకుని చనిపోతున్నారని.. గ్లాసులు పగిలి పోయాయి. సైకిళ్లకు ప్రమాదాలు జరుగుతున్నాయని కేఏ పాల్ సెటైర్లు వేశారు. కోర్టులో కేసు వేసి




కుండ గుర్తు సాధించామని అన్నారు. ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి స్టీల్ ప్లాంట్ అనుబంధంగా వెయ్యి కంపెనీలు ద్వారా ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ప్రజలు మోడీ, కేసీఆర్, జగన్ కు అవకాశం ఇచ్చారు. ప్రజా శాంతి పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలి అని కోరారు. ప్రధాన పార్టీల్లో టిక్కెట్లు రాని వారు తమ పార్టీలో చేరడానికి వస్తున్నారని కేఏ పాల్ తెలిపారు. రుషికొండలో కొండ మాయం చేశారని.. కుటుంబ, కుల పాలనకు చరమ గీతం పాడాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ భూములను అమ్మేస్తున్నారని.. కంపెనీలు అహ్మదాబాద్ తరలిపోతున్నాయని తెలిపారు. బొత్స సత్యనారాయణ కుటుంబం అక్కడ దోచుకుని ఇప్పుడు విశాఖ వచ్చారు అని ఆరోపించారు. కాగా.. ఈ సమావేశంలో పార్టీ నాయకులు యేసు పాదం, శుభాకర్, బాబు రావు, జిలుకర రవి కుమార్, బాబుజీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీరద్‌కోట బరిలో ఇందిర హంతకుడి తనయుడు

### ఎంపిగా పోటీ చేస్తున్న బియాంత్ సింగ్ కొడుకు

చండీఘడ్,ఏప్రిల్12: పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ లోక్‌సభ స్థానం నుంచి సరబ్‌జిత్ సింగ్ స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగారు. అతడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీని హత్య చేసిన బియాంత్ సింగ్ కుమారుడు. అయితే ఈ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా నటుడు కరంజిత్ అన్మోల్, బీజేపీ నుంచి గాయకుడు హన్స్ రాజ్ బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో ఈ లోక్ సభ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొంది. ఇక 2004 లోక్‌సభ ఎన్నికల్లో సరబ్ జిత్ సింగ్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2007లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బహదౌర్ స్థానం నుంచి బరిలో దిగి ఓడిపోయారు. అలాగే 2014లో ఫతేగడ్ సాహేబ్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైయ్యారు. అయితే అతడి తల్లి బిమల్ కౌర్ 1989లో రోపర్ లోక్‌సభ స్థానం నుంచి ఘన విజయం సాధించారు. 1984, అక్టోబర్ 31న నాటి ప్రధాని ఇందిరాగాంధీని న్యూఢిల్లీలోని ఆమె నివాసంలోనే.. అంగరక్షలు బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఆ బియాంత్ సింగ్ కుమారుడే ఈ సరబ్‌జిత్ సింగ్. పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు జూన్ 1వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.

## కర్నూలులో కూటమికి భారీ దెబ్బ

పల్నాడు,ఏప్రిల్12 : మాటపై నిలబడే నాయకుని నాయకత్వంలో పని చేయడానికి వైఎస్సార్‌సీపీలో చేరేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారు. కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని సీఎం జగన్ పార్టీలో చేర్చుకుంటున్నారు. ఈ క్రమంలో కర్నూలు జిల్లాలో టీడీపీ కూటమికి భారీ షాక్ తగిలింది. టీడీపీ, బీజేపీని వదిలి ఆ పార్టీల కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. పల్నాడు జిల్లా ధూళిపాళ్ల నైట్ స్టే పాయింట్ వద్ద ఆలూరు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ మసాల పద్మజ, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి. తెలుగుదేశం పార్టీ కీలక నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి, బీజేపీకి చెందిన మాజీ మేయర్, ఆలూరు నియోజకవర్గ నేత కురువ శశికళ, ఆంధ్రప్రదేశ్ కురవ సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణమోహన్, తదితరులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. అందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు.

# గెలిపిస్తే...నిధులు తెస్తా

## మల్కాజిగిరి అభివృద్ధి చేస్తా : ఈటల రాజేందర్



మౌలాలి, ఏప్రిల్ 12,(ప్రజాజ్యోతి) :

ఈ ఎన్ని కల్లో ప్రతి ఒక్కరూ'కమలం' గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను భారీ మెజా రిటీతో గెలిపించం డి, కేంద్రం నుంచి నిధులు తీసు కుని వచ్చి మల్కా జిగిరి పార్లమెంట్ నియోజ కవర్గం సమగ్రాభివృద్ధి చేస్తానని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగం గా శుక్రవారం ఆయన మౌలా లి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో పాల్గొని కాల నీ ప్రజలతో సమావే శమైనారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడు తూ..మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం దేశం లోనే అతి పెద్దదన్నారు. ఇక్కడ తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాల వారి తో పాటుగా ఇతర రాష్ట్రా ల వారు అధికంగా ఇక్కడే ఉంటారని, ఇది ఓ మినీ ఇండియా అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి తాల్ బోల్ మాటలకు గ్రామాల ప్రజలు లొంగిపో యారు. మహిళ, రైతు, యువకుల, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించింద న్నారు. ఇలాంటి ఆచరణ సాధ్యం గాని హామీలు ఇస్తున్నప్పుడు, చర్చ పెట్టే బాధ్య త మేధావుల మీద ఉం టుందని తెలిపారు. ఇవి అమలు అవుతాయా..? కావా...? అనే చర్చ పెట్టా ల్సి ఉండే, కానీ ఆ పని జరగక పోవడంతో ప్రజలు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపా యలు ఇస్తున్నారు. దానికి తోడు అదనంగా తులం బంగారం ఇస్తామ న్నారు. అమ్మాయి పెళ్లికి ఆసరాగా తల్లిదండ్రులకు పెళ్లిపీటల మీద ఇస్తామ న్న లక్ష రూపాయల చెక్కు లే పిల్ల లు పుట్టాక వస్తు న్నాయి. ఈ హామీలు చూసి మాజీ ఆర్థిక మంత్రి గా పిచ్చోన్ని అయిపోయి న. పెన్షన్లు సగ్గం ఇవ్వలేక పోతు న్నాం. కోటిన్నర మంది మహిళలు ఉంటా రు. వారికి నెలకు రూ 2,500 ఇస్తే సంవత్సరా నికి రూ 40 వేల కోట్లు కావాలి. ఎలా సాధ్యం. ఎవరన్నా అడిగారా...? అని ఆయన ప్రశ్నించారు. రైతుబంధు ఇవ్వాలంటే అన్నీ ఖర్చులు దిగ్బంధం చేస్తే తప్ప, గత ప్రభుత్వం ఇవ్వలేక పోయిందన్నా రు. రేవంత్ రైతులకు రూ 15,000, కౌలు రైతులకు రూ 12,000 ఇస్తాన న్నా రు. అసలు సోయి ఉండే హామీలు ఇచ్చారా ? ఇప్పుడు లంకె బిందెలు ఉన్నాయని వచ్చా..,ఉత్త బిందెలే ఉన్నాయి అని రేవంత్ అంటున్నారు. తెలంగాణ వచ్చిన నాడు మద్యం ఆదాయం రూ.10,700 కోట్లు.. ఈనాడు అది రూ.45 వేల కోట్లు. ఈ ఆదాయం కోసం ఎంతో మంది మహిళల పుస్తెల తాళ్ళు తెగిపడ్డాయని తెలిపారు. అయినా ఆ ఆదాయం వస్తేనే జీతాలు, పెన్షన్లు వస్తున్నాయి. ఇలాంటి రాష్ట్రంలో ఇన్ని హామీలు ఇచ్చారు. ఒక్క ఫ్రీ బస్ తప్ప ఏ హామీ అమలు కావ డం లేదు. మళ్లీ ఇప్పుడు వచ్చి 17 ఎంపీ సీట్లు గెలిపిస్తే హామీ లన్నీ అమలు చేస్తానని అంటున్నారు ప్రజలు ఏమన్నా పిచ్చోళ్ళలా కని పిస్తున్నారా.. ? అని ప్రశ్నించారు. ఇండియా కూటమికి 40 సీట్లు వస్తే, రాహుల్ ఎలా ప్రధాని అవుతారు...? వచ్చేది సచ్చేది లేదు. మోదీ ఏనాడు అబద్ధపు వాగ్దా నాలు ఇవ్వలేద న్నారు. 370 రద్దు చేస్తాం అన్నా రు. కాశ్మీరును భారత్‌లో అంతర్భాగం చేశారు. 500 ఏళ్ళ నాటి కలను సాకారం చేసి అయోధ్య రామ మందిరం నిర్మాణం చేసి భారత జాతికి అంకితం చేశారు. ఆత్మ గౌరవం బావు టా ఎగుర వేసిన భరతమాత ముద్దు బిడ్డ మోదీ అని కొనియాడారు. సుభిక్ష, సుసంపన్న భార త దేశం కోసం మళ్లీ నరేం ద్ర మోదీ ప్రధాని కావాలని దేశ ప్రజలు ఆకాంక్షిస్తు న్నారని తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. మల్కాజిగిరి ప్రజల ప్రేమకు ముగ్ధుడైన ప్రధాని, ఆప్ జరూర్ జీతేగా, జీత్ కే ఆవో అని చెప్పారు. ఇది కొత్తగా ఏర్పడ్డ సిటీ.. ఇక్కడ రోడ్లు, డ్రైనేజీ, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇలా అనే క సమస్యలున్నాయి. ఇవన్నీ తీర్చడానికి నాకు ఒక్క అవకాశం ఇవ్వమని కోరుతున్నాను. మీ కోసం మోదీ దగ్గర నుండి నిధు లు తీసుకు వస్త..రేవంత్ ఇచ్చిన హామీల అమలు కు కొట్లడతా..రెండు భాధ్యతలు నిర్వ హిస్తా, నేను మీకు మచ్చ తేను. నేను అనుభవి ంచిన బాధలు, మళ్ళీ ఈనాడు పిల్లలు అనుభవించ వద్దని మొదటి ఆర్థిక మం త్రిగా సన్న బియ్యం పథ కం తెచ్చింది నేను. హైద రాబాద్ లో హాస్టల్స్ ఉండ డం వల్ల ఆ కులాల్లో ఉన్న పిల్లలు పెద్ద చదువులు చదువు కున్నారు. ఆ ఉద్దే శ్యంతోనే 72 కులాలకు హాస్టల్ భవనాలు మంజూ రు చేశాం. వారికి హైదరాబాద్ లో ఒక అడ్డా ఉండా లని ఈ భవనాలు ఇచ్చాం. 40 రోజులు అసెంబ్లీలో మీటింగ్ పెట్టి బీసీ కులాల సమ స్యలు తెలుసుకున్నాం. అందు లో భాగమే కుల సం ఘాల భవనాలు, 250 రెసిడె న్షియల్ స్కూల్స్ ఏర్పాటు అన్నారు. కరోనా పేషంట్ దగ్గరికి వెళ్ళిన మొదటి మంత్రిని నేనే అని తెలి పారు. ఈ కార్యక్ర మంలో మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు వడ్డీ సుబ్బా రావు,వీకే. మహేష్,గున్నాల చంద్ర శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు,సింగం లింగారావు, మేకల మోహన్ యాదవ్, రొయ్య ల కృష్ణ మూర్తి ముది రా జ్, రామకృష్ణ తదితరు లు పాల్గొన్నారు



## రైస్ మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు

### రూ.1.8 కోట్ల విలువగల సీఎంఆర్ బియ్యాన్ని పక్కదారి



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్12 :

తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిం చిన మేర సిఎంఆర్ బియ్యం ప్రభు త్వానికి అంద చేయని ఓ రైస్ మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కొండాపూ ర్ గ్రామంలో గల సాయికృష్ణ రైస్ మిల్‌ను ఇటీవలే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా అదనపు ( రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రైస్ మిల్ యజ మాని రాజేందర్ రెడ్డి ప్రభుత్వానికి అందజేయాల్సిన 1.8 కోట్ల విలు వగల సీఎంఆర్ బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు కలెక్టర్ గుర్తిం చారు. దీనిపై జిల్లా కలెక్టర్ రైస్ మిల్ యజమానిపై ధన్వాడ పోలీస్ స్టేషన్ లో సివిల్ సప్లై డిఎం దేవదాస్ తో ఫిర్యాదు చేయించారు. ఈ మేరకు ధన్వాడ పోలీసులు రైస్ మిల్ యజమాని రాజేందర్ రెడ్డి పై ఎఫ్ఐఆర్ చేసి నాన్ బైలబుల్ కేసు నమోదు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మిల్లర్లు ప్రభుత్వానికి నిర్దేశించిన మేర సీఎం ఆర్ బియ్యం సరఫరా చేయకుండా పక్కదారి పట్టించినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరిం చారు. ఖరీఫ్ 2023-24 సిఎంఆర్ నేటికీ ఇవ్వలేదని, ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ పంపిణీ చేయనందుకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.


## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి ఆగస్టు12 (ప్రజాజ్యోతి)

కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎముక రాము లు గురువారం మృతి చెందాడు.ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు అనంతరం ఆర్థిక పరిస్థితుల దృశ్య మృతుని కుటుంబానికి నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడొద్దనీ అండగా ఉంటామని భరో సా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ము చర్ల శ్రీకాంత్ రెడ్డి,హనుమాన్ దేవాలయం చైర్మెన్, కొమ్మ గొని రవి గౌడ్,వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యాం సుందర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత



కల్వకుర్తి ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) :

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ ని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అందజే శారు కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాలా పంజగుల పెరుమళ్ళ నీల మ్మ, వెంకటేష్, సానముని కృష్ణయ్య, ఇంటి నిర్మాణాల కొరకు మెటీరి య ల్ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దారముని గణేష్ అందజే శారు ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అం డగా నిలుస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు కుటు ంబ సభ్యుల ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య ,టిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షులు గణేష్, టిఆర్ఎస్ నాయకులు కడల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు లింగం, గోపా ల్, కొత్త బాలయ్య, రాజు, అల్లుడు కృష్ణ, బాలరాజ్, పాల్గొన్నారు.

## ఘనంగా రినిష్ రెడ్డి జన్మదిన వేడుకలు...



కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) :

మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేం దర్ కుమారుడు రెనిష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వారి నివాసంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్య క్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, టీపీసీసీ మాజీ కార్యదర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మల్లికార్జున్ యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా డివిజన్ అధ్యక్షులు జోజమ్మ, మారుతీ, కృష్ణవేణి, రజిత, జ్యోతి, విజయ లక్ష్మి,రాధా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీబీ పాటిల్

### -మార్నింగ్ వాక్ పేరుతో చారిత్రాత్మక కట్టడమైన క్లాక్ టవర్ నుండి పట్టణంలో ప్రచారం షురూ

### -ప్రజల మద్దతు కోరుతూ.. కరపత్రాలు పంచుతూ.. జోరుగా సాగిన ప్రచారం



అందోల్, ఎప్రిల్12,(ప్రజాజ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్న బీబీ పాటిల్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రధాన పా ర్టీల అభ్యర్థులను పార్లమెంటు ఎన్నికలో ఓడించాలనే సంకల్పంతో ప్రచా రం జోరుగా కొనసాగిస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అందోల్ నియోజకవర్గం జోగిపేట మున్సిపాలిటీ పట్టణంలో శుక్రవారం ఉదయం పాటిల్ మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. చారిత్రాత్మక కట్టడమైన జోగిపేట క్లాక్ టవర్ నుండి బిబి పాటిల్ తన ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారంలో బాగంగా బీబీ పాటిల్ జోగిపేట పట్టణంలో వ్యాపార సముదాయాలు నిర్వహించే వ్యాపారస్తులను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి మోడీ హయాంలో దేశం సాధించిన ప్రగతిని వారికి వివరించి చెప్పారు. పట్టణ పురవీధుల్లోని ఓటర్లను కలుస్తూ మోడీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రా లను ఓటర్లకు అందజేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేసారు. కార్యకర్తలతో మాట్లాడుతూ ఎన్నికలు జరిగే వరకు ప్రజలను నిరంతరం కలుస్తూ ఉండాలని మోడీ ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు.



**-హ్యాట్రిక్ పై ధీమా...** ప్రజలు తనను ఎంపీగా రెండు పర్యాయాలు గెలిపించారని మరోమారు తమ అమూల్యమైన ఓటు తనకు మద్దతుగా కమలం పూవు పై వేసి మరోమారు తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశంలో మోడీ ఈ పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు ఈ దేశ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో మోడీ పవ నాలు వీస్తున్నాయని, మరోమారు దేశంలో మోడీ ప్రభుత్వం ఏర్పడడం తథ్యమని అన్నారు. గతంలో తాను బిజెపి పార్టీలో లేకపోయినా కేంద్రం నుండి జాతీయ రహదారులు, కేంద్రీయ విద్యాలయాలు, రైల్వే లైన్ వంటి వాటికి నిధులు తేగలిగానని, ఈ దఫా తనను ఎంపీగా గెలిపి ంచిన అనంతరం మోడీ గారి అండతో ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. పాటిల్ తన వినూత్న ప్రచారంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేసారు. కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్య క్షులు గోపన్ పల్లి శివశంకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జగన్నాథం, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తిరెడ్డి, జిల్లా ప్రధా న కార్యదర్శి కులకర్ణి, సీనియర్ నాయ కులు ప్రభాత్, మానెయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు సుమ న్, నవీన్, సురేష్, పాపయ్య, అనిల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు వృధా కావు

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.రాజు

అలంపూర్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 12:



సామాజిక సమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరులైన వారి త్యాగాలు వృధా కావని కెవిపి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం ఎదు ట కెవిపిఎస్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాయకంటి పరశురాముడు 3వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ... అంటరానితనం, కుల వివక్ష, సామాజిక సమస్యల పరిష్కారం కోసం పరశు రాం నిరంతరం పోరాటం చేశారని అన్నారు. గ్రామస్థాయి కార్యకర్త నుండి జిల్లా స్థాయికి ఎదిగిన నాయకుడు మరణించడం సామాజిక ఉద్యమాలకు కెవిపిఎస్ ఉద్యమ విస్తరణకు తీరని లోటని అన్నారు. ప్రాగటూర్ గ్రామం నుండి సేరిపల్లి గ్రామానికి రోడ్డు వేయాలని, శ్రీశైలం నీటి మునక భూములు భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని పరితపించేవాడని గుర్తు చేశారు. మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలను కలుగొట్ల గ్రామానికి తరలించడం సరైంది కాదని జరిగిన పోరాటంలో పాల్గొన్నాడని అన్నారు. దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్మశాన స్థలాలు కేటాయించాలని కోరుతూ జిల్లాలో జరిగిన అనేక పోరాటాలలో చురుకుగా పాల్గొనే వాడని అన్నారు. అంబేద్కర్ జ్యోతిబాపూలే సుందరయ్య లాంటి మహనీయుల ఆశయ సాధనకు నీతిగా నిజాయితీగా నిబద్ధతతో చివరిదాకా పోరాటం కొనసాగించాడని అన్నారు. పరుశురాం ఆలోచన విధానాన్ని ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ వర్ధంతి సభలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, సిపిఎం అల్లంపూర్ మండల కార్యదర్శి నరసింహ, పరశురాం భార్య హేమలత, నాయకులు వెంకటేష్, విక్రమ్, సుంకన్న, దేవరాజ్, రాంబాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలి

**6 గ్యారంటీల అమలుపై ప్రజల్లో చర్చ జరగాలి...**

**మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోనే కూకట్ పల్లిలో మెజారిటీ దిశగా ముందు కెళ్లాలి...**

**కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలను ప్రారంభించిన బండి రమేష్, షేర్ సతీష్ రెడ్డి...**

కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :



కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజక వర్గంలో ప్రచారం నిర్వహించే రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశా నికి, రాష్ట్రానికి ఎనలేని సేవలందించింది అన్నా రు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అసెంబ్లీ ఎన్ని కలకు ముందు కాంగ్రెస్ ఆరు పథకాల గ్యా రెంటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకా లను అమలు చేస్తూ ప్రజలకు మరింత దగ్గర అయిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకె ళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాల అమలుతో ప్రజల రూపులేఖలు మారిపోయా యని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే మల్కా జ్ గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు సెగ్మెం ట్లో అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజ కవర్గం నుండి సాధించే దిశగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, సంజీవరావు, ప్రతాపరెడ్డి, కోప్పి శెట్టి దినేష్, మేకల మైఖేల్ ,అరవింద్ రెడ్డి, చున్ను పాష, తోచర్ ,గంధం రాజు, అనిల్ రెడ్డి ,ప్రసన్న కుమార్ ,నరసింహ, లక్ష్మణ్, రజిత,జోజమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) :



స్వేచ్ఛాయుత వాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును వినియో గించుకోవడం కోసమే పోలీస్ కవాతు నిర్వహించినట్లు ఏసీపి కేవీపీ రాజు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఏసీపి ఆధ్వర్యంలో రాయపోల్, దండుమైలారం, నెర్రపల్లి గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో ప్రజలు సురక్షిత, స్వేచ్ఛాయుత, శాంతియుత ఎన్నికల నిర్వహణ కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ప్రజలు నిర్భయం గా ఓటు వేసేలా ప్రోత్సహించడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరి గిందన్నారు. ఎన్ని కల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాల నియంత్రణకై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు మైబెల్లి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఎఎస్సైలు రత్నయ్య, జలంధర్, పోలీసు సిబ్బంది, కేంద్ర పోలీసు బలగాలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాం పట్టివేత



కాళేశ్వరం ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి: కాలేశ్వరం గ్రావిటీ కెనాల్ వద్ద 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కాళేశ్వరం ఎస్సై భవాని సేల్ పట్టుకున్నారు. శుక్రవారం ఉదయం తనిఖీలు నిర్వహిస్తుండగా బొలోరో వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. బియ్యాన్ని, వాహనం స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. చెన్నూరు కు చెందిన రమేష్ ఎల్లక్కపేట, రాజిరెడ్డి అను వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భవాని సేన్ పేర్కొన్నారు. అక్రమ రవాణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## బూతు స్థాయి సమ్మేళనంను విజయవంతం చేయండి

**బీజేపీ చిన్నగూడూర్ మండలం అధ్యక్షులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి ): చిన్న గూడూరు మండల కేంద్రంలోని చిన్న గూడూరు మండల అధ్యక్షుడు గూగులోత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న పాల్గొని మాట్లాడుతూ రేపు జిల్లా కేంద్రంలో జరిగే బూతు స్థాయి విజయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని అలాగే ప్రతి బూతు నుండి అధ్యక్షులు, కోఆర్డినేటర్, బిఎల్ఓ2 ను హాజరవాల్సిందిగా వారు కోరారు అలాగే చిన్న గూడూరు మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో మరియు బూతులోబీజేపీ కి 350 ఓట్లు వచ్చే విధంగా కృషి చేయాలని అలాగే సీతారాం నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్తలు సైనికునిగా కష్టపడాలని వారు కోరడం జరిగింది ఈ సభకు మండల నాయకులు జిల్లా నాయకులు గ్రామస్థాయి నాయకులు రావలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధసిరి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు మాచర్ల నవీన్, మండల ప్రధాన కార్యదర్శి ఘనగాని వేణు, మండల ఉపాధ్యక్షులు కుప్పల శ్రీనివాస్, ఎస్సీ మోర్చ అధ్యక్షుడు అశోక్, ఎస్టీ మోర్చ అధ్యక్షుడు నునవత్ బాలు,బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశాలి సంఘం బాధ్యులు



కేసముద్రం, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): కేసముద్రం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మండల పద్మశాలి సంఘం బాధ్యులు మండల కేంద్రంలో పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నరసయ్య ,ఉపాధ్యక్షులు కాముని కుమారస్వామి, కోశాధికారి మామిడాల శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు చిట్యాల వీరన్న, యూత్, అధ్యక్షులు చెలమల్ల కిరణ్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు సామల రమేష్, బొద్దుల సతీష్, గుండు శ్రీనివాస్, బేతు వెంకన్న, సామల లక్ష్మీనారాయణ, సామల వెంకటేశ్వర్లు, జంజిరాల సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ స్థాయి సమ్మేళనంను విజయవంతం చేయాలి

*** బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రడం వెంకన్న గౌడ్**

కేసముద్రం, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): బిజెపి బూత్ స్థాయి సమ్మేళనం విజయవంతం చేయాలని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రడం వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ గెలుపు కోరుతూ నేడు మానుకోట శనగపురం రోడ్డు బాలాజీ గార్డెన్ లో నిర్వహించే బూత్ స్థాయి సమ్మేళనానికి బూత్ స్థాయి అధ్యక్షులు,బూత్ స్థాయి కోఆర్డినేటర్స్ బూత్ బి ఎల్ ఏ లు మరియు మండల పదాధికారులు వివిధ మోర్చాలా శ్రేణులు ,బిజెపి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు గాంధీ వెంకట్ రెడ్డి , బోనగిరి ఉపేందర్, మండల పార్టీ కోశాధికారి లెంకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వాహనాలకు రిజిస్ట్రేషన్ నెంబర్ తప్పనిసరి

*** వాహనం నడుపువారు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలి**

*** పాలకుర్తి సిఐ : జి. మహేందర్ రెడ్డి**



కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) : వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగి ఉండాలని, వాహనాన్ని నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించి వాహనాన్ని నడపాలని పాలకుర్తి సిఐ జి.మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాపన్న చౌరస్తాలో కొడకండ్ల ఎస్ఐ శ్రావణ్ కుమార్, పోలీసు సిబ్బంది, సి ఆర్ పి ఎఫ్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా పాలకుర్తి సర్కిల్ పరిధిలోని పాలకుర్తి, కొడకండ్ల దేవరుప్పుల మండలాల పరిధిలో గత మూడు రోజులుగా వాహన తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. వివిధ అవసరాల రీత్యా 50 వేలకు మించి నగదు తీసుకెళ్లేవారు, ఆభరణాలు తీసుకెళ్లేవారు, సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. సరైన పత్రాలు లేని ఎడల సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మోటార్ వాహన చట్ట ప్రకారం వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్, ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు వాహనంపై రిజిస్ట్రేషన్ నెంబరు స్పష్టంగా కనిపించేలా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ నెంబర్ లేని వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. తనిఖీల సందర్భంగా రిజిస్ట్రేషన్ నంబర్లు లేని ఒక డీసీఎం వాహనం, ఒక ట్రాక్టర్, రెండు కార్లు, టాటా ఏస్ ట్రాలీ, ఆటో ట్రాలీ, రెండు టూ వీలర్ బైకులు,, సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనదారులు మోటార్ వాహన చట్ట ప్రకారం భద్రత పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళనువేధించిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేయాలి



తొర్రూరు, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి ): తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో క్యాషియర్ గా పనిచేస్తున్న ఎస్సీ మాదిగ కులానికి చెందిన మహిళను అదే సెంటర్లో సీఈఓ గా పని చేస్తున్న మురళి కులం ముదిరాజు వెలికట్ట గ్రామానికి చెందిన వ్యక్తి గత కొద్దిరోజులుగా దళిత మహిళను లైంగికంగా వేధించడంతో ఈనెల నాలుగో తేదీన తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయకుండా కాలయాపన చేయటంతో, తొర్రూరు పట్టణంలో ఉన్న దళిత సంఘాల ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత ప్రజాప్రతినిధి అయిన మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ ఎస్టీ మహిళలకు రక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దళిత మహిళ తనను లైంగికంగా వేధించాడని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చి పది రోజులు గడిచిన ఇప్పటివరకు దానిపై కఠినమైన చర్యలు తీసుకోకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీస్ వారు చేతులు దులుపుకోవడం ఏంటని వారు ప్రశ్నించారు.పోలీస్ నిర్లక్ష్యం మూలంగానే వెలుగు మురళి బయట స్వేచ్ఛగా తిరుగుతున్నాడని వారన్నారు. ఇంత జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించక పోవడం ఇది కుల వివక్షక నిదర్శనమని వారు తెలిపారు. భారతదేశంలో రాజ్యాంగబద్ధంగా మహిళలకు కల్పించే రక్షణ కరువైపోవడానికి కుల అహంకారమే కారణమని దళిత మహిళలకు దళితులకు రక్షణ అనేది గాలిలో దీపంగా మారిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తుల పట్ల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంతో, దళితులు దళిత సంఘాలు బహిరంగంగా సమావేశాలు నిర్వహించుకునే దౌర్భాగ్య పరిస్థితి ఈ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుందని వారన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి దళిత మహిళను లైంగికంగా వేధించిన వెలుగు మురళిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని సమక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు పట్టన కేంద్రంలో దశల వారి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నకరకంటి కొమురయ్య ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తలారి అశోక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రావిశెట్టి వెంకన్న, వడ్లకొండ వెంకట సాయిలు, సంజీవ, డోనక ఐలయ్య, ధర్మారపు నాగన్న, రాయిశెట్టి ఉపేందర్ యాకేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ బూత్ సమ్మేళనానికి తరలిన బీజేపీ శ్రేణులు



తొర్రూరు, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి ): వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గారి గెలుపు కాంక్షిస్తూ శుక్రవారం మడికొండ సత్యసాయి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంట్ పోలింగ్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి తొర్రూరు మండలం నుండి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరిగింది.స్థానిక అన్నారం రోడ్డు ఆర్చ్ వద్ద బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రదాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ గారికి కానుకగా అందించేందుకు బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.వరంగల్ పార్లమెంటు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఈసారి బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.స్థానికుడైన అరూరి రమేష్ గారిని గెలిపిస్తే మోడీ గారి సహకారంతో వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి క్రృషి చేస్తారని తెలిపారు. కేంద్రంలో 400 వందల సీట్లతో బీజేపీ మూడో సారి అఖండ విజయం సాధించడం ఖాయమని, తెలంగాణ లో విశేషమైన స్పందన వస్తుందని ఈసారి 12సీట్లు గెలిచి చరిత్ర స్రృష్టించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా, మండల,శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు, వివిధ మోర్చాల భాద్యులు పైండ్ల రాజేష్, మంగళపళ్ళి యాకయ్య, గడల శేఖర్, గట్ల భరత్,సిహెచ్.విజయ్ కుమార్,వినయ్ శర్మ,ఆర్.రాజకుమార్,కాగు నవీన్, గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, సందీప్, శ్రీనివాస్, శ్రీనాథ్, ఛలపతి రాజ్, భషీర్, యాకన్న, సురేష్, శివ, తేజస్, సునిల్, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష చాలా పవిత్రమైంది..



కోళ్ల రవి స్వప్న దంపతులు

రఘునాథపల్లి. ఏప్రిల్ 12( ప్రజాజ్యోతి) హనుమాన్ దీక్ష చాలా ప్రయత్నమైందని దీక్షలో ఉన్న భక్తులు ప్రతిరోజూ ఉపవాసం ఉండడం ఎంతో అభినందనీయమని అన్నదానం మహా పుణ్యకార్యం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ స్వప్న దంపతులు అన్నారు.శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో కోళ్ల రవి గౌడ్ స్వప్న దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలోని హనుమాన్ విగ్రహాలకు చందనం వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం హనుమాన్ భక్తులు మాల వేసుకోవడంతో పాటు హనుమాన్ జయంతి వరకు దీక్షలో ఉండడం చాలా పుణ్యకార్యమని అన్నారు. ఆంజనేయస్వామి భక్తులు హనుమాన్ జయంతి రోజు వరకు దక్షణ కొనసాగించడం అనవయితీ అన్నారు. ఆంజనేయస్వామికి కొంగుబంగారమైన కొండగట్టు అంజన్న స్వామి ఆరాధ్య దైవం అని వారు అన్నారు ఈ సందర్భంగా భక్తులతో పాటు ప్రజలకు మహాన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భిక్షలో పాల్గొన్న స్వాములు కొన్నె సతీష్ కుమార్, కందుల అనిల్ కుమార్, మరాటి శ్రీశైలం, కోళ్ల సందీప్ గౌడ్, కోళ్ల సూర్య తేజ గౌడ్, నోముల మహేందర్, ద్యావరా మహేష్, పేర్ని అనిల్, అడ్డురి అనిల్, నితిన్, నాగరాజు, నాగరాజు కె, రాజు వివిధ గ్రామాల స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో,భేటీ పడవో



శాయంపేట ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి: భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళ సాధికారత కేంద్రం నుండి ముఖ్య అతిథులుగా సూపర్వైజర్స్ కె సునీత మంజుల,మానస మహిళ హాజరై వారు మాట్లాడుతూ భేటీ బచావో బేటి పడావో అనే కార్యక్రమం ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి, అనేది భారతదేశంలోని బాలికల సంక్షేమ కోసం వారి చదువుల కోసం భారత ప్రభుత్వం 2015లో ప్రారంభించడం జరిగిందన్నారు.

బాల్య వివాహాల కోసం లింగ వివ క్షత గుడ్ టచ్,బాడ్ టచ్ గురించి బాలికలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి

కాళేశ్వరం ఏప్రిల్12 (ప్రజా జ్యోతి):కాళేశ్వరం గ్రామం లో ఉన్న ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి వాహనానికి రేడియం స్టిక్కర్లను ట్రాక్టర్లకు అంటించాలని ఎస్సై భవాని సేన్ ట్రాక్టర్స్ యజమానులను హెచ్చరించారు. గ్రామం లో పలు సందర్భాల్లో వాహనాలకు రేడియం స్టిక్కర్ లేక ప్రమాదాలు జరిగిన సంఘటన గుర్తు చేస్తూ ఇకమీద ఇలాంటి సంఘటనలు జరగకూడదని వాహన పత్రాలు లేకుండా ఇండికేషన్ రేడియం లేకుండా వాహనాలు తిరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని ...ఎస్ఐ భవాని సేన్ పేర్కొన్నారు.





## బీజేపీ విజయశంకల్పం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి ): భారతీయ జనతా పార్టీ డోర్నకల్ నియోజక వర్గంలోని శిరోల్ మండల కేంద్రంలో విజయసంకల్ప బూతు సమ్మేళన సన్నహాక సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మండల ఇంచార్జ్ పైండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రేపు జరిగే విజయ సంకల్ప బూతు సమ్మేళన సన్నాహక సమావేశానికి ప్రతి బూతు నుండి కన్వీనర్ కో కన్వీనర్ భూత అధ్యక్షుడు పాల్గొనాలనితెలిపారు. ఈ కార్యక్రములో దిలీప్, వీరన్న, బర్రె యాకన్న, లక్ష్మణ్ మరియు 23 బూత్ కమిటీల బాధ్యులు పాల్గొన్నారు

## ఉచిత వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



సంగెం, ఏప్రిల్ 12,(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు 31 రోజులపాటు కార్పోరేట్ విద్యకు ధీటుగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు బొజ్జ సురేష్,, కార్యదర్శి సింగారపు బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు, 10వ తరగతిలో 10/10 జిపిఏ సాధించాలని వారికి ఇది ఒక సదవకాశం అని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా పదవ తరగతి పై ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరం మీ ఉన్నత చదువులకి ఉచిత విద్యకు ఇది చక్కని అవకాశం అని తెలిపారు. ప్రవేశ దరఖాస్తు 20.04.2024 తీసుకోవాలి. ప్రవేశ పరీక్ష హర్వత పరీక్ష తేదీ 21.04.2024 ఆదివారం నిర్వహించబడుతుంది. పరీక్ష సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, 9వ తరగతి పాఠ్యాంశాలపై 100 ప్రశ్నలతో అన్ని సబ్జెక్టుల నుండి పరీక్షాలు ఉత్తీర్ణులైన విద్యార్థులకు అదే రోజున ఎంపిక చేయబడుతుంది. నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం చదువుతున్న బాల, బాలికలకు ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచిత శిక్షణ శిబిరంలో పాల్గొనాలని ఆసక్తిగల వారు 78010784,9951231376 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## రోడ్డుకు అడ్డుగా ఉన్న ముండ్ల పొదలు తొలగింపు



శాయంపేట ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి : శాయంపేట నుండి కొత్తగట్టు సింగారం వైపు వెళ్లే రోడ్డు కు ఇరువైపుల ముండ్ల పొదలు ఉండి రోడ్డును కమ్మేసాయి మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని గుర్తించిన సీఐ రంజిత్ రావు, ఎస్సై ప్రమోద్ కుమార్ శనివారం జెసిపి సహాయంతో ముళ్ళ పొదలను తొలగించారు. వాహనదారులు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## హత్య ప్రయత్నం చేసిన వ్యక్తి కి రిమాండ్

శాయంపేట ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి : హత్య ప్రయత్నం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు, ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాట్రపల్లి గ్రామానికి చెందిన ఎర్రం రవి కి అదే గ్రామానికి చెందిన బానోత్ దేవేందర్ 1500 రూపాయలు ఇవ్వాలి డబ్బుల విషయంలో సోమవారం దేవేందర్ తో గొడవ పడి డబ్బులు ఇవ్వకుంటే నిన్ను చంపుతానురా అంటూ బెదిరించాడు, అదే క్రమంలో మరల అదే రోజు రాత్రి 8:00 గంటలకు దేవేందర్ కిరాణం షాప్ కి పోయినది గమనించిన రవి మిర్చిలు కట్ చేసే చాకు తో దాడి చేయగా దేవేందర్ ఎడమ చెయ్యి కి గాయం అయ్యింది. దేవేందర్ సదరు వ్యక్తి పై దరఖాస్తు ఇవ్వడంతో కేసు నమోదు చేసి రవిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించామని తెలిపారు.

## వేసవి దాహాన్ని తీర్చేందుకు బోర్లు మరమ్మత్తులు

శాయంపేట ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి: మండల పరిధిలో ప్రజలకు వేసవి కాలంలో దాహాన్ని తీర్చేందుకు పాడైపోయిన బోర్లను మరమ్మత్తులు చేయించి ప్రజలకు అందుబాటులో నీటిని అందేలా చూడాలని ప్రభుత్వం అధికారులకు సూచించారు. అధికారుల ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది కలిసి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేత్రస్థాయి నీటి లభ్యత సరఫ రాలపై పైపులైన్ లీకేజీ అరికట్టడం కోసం, నీటి వృధాను, పనిచేయని పంపులు బోర్ పంపులు వెంటనే మరమ్మతులు జరిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ.

మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కాసుల నరేష్.

ఆలేరు ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి): ఈనెల 13న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు



కందుల నాగరాజు, కాసుల నరేష్ లు శుక్రవారం ఆలేరు పట్టణంలో బస్టాండు సమీపంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి ఊపిరి పోసిన ఆంధ్ర మహాసభకు కేంద్రమైన భువనగిరి పట్టణంలో 13న ఎస్ఎఫ్ఐ జిల్లా నాలుగవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటలు చేస్తున్న 200 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొంటున్నారని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారాలపై భవిష్యత్తులో చేపట్టే పోరాటాల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. వెన్నెల కళాశాల ఆడిటోరియంలో జరిగే మహాసభలను జయప్రదం చేయడానికి విద్యావేత్తలు, విద్యా శ్రేయోభిలాషులు, ప్రజాస్వామిక వాదులు తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్, సహాయ కార్యదర్శి కంతి విక్రమ్, కంతి రాజు, ప్రదీప్, బన్నీ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## సమాచార హక్కు చట్టంపై జరిగే సదస్సును విజయవంతం చేయాలి

పాత్రికేయుడు ఖుర్షీద్ పాషా.

ఆలేరు, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి): సమాచార హక్కు చట్టంపై నేడు భువనగిరి జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో ఉదయం 11గంటలకు జరిగే సదస్సును విజయవంతం చేయాలని సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా కోరారు.



శుక్రవారం ఆయన భ ఆలేరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కుచట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పారదర్శక పాలన, జవాబుదారీ తనం ఆర్టీఐ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు, చీఫ్ రిటైర్డ్ ఇంజనీర్ ఎం. ఏ.కరీం, హైకోర్టు అడ్వకేట్, ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షులు ఎం. ఎ. ముజీబ్, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరనాథ్ గౌడ్, సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజా ప్రతి నిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకవరం మోహనరావు, జిల్లా సమాచార హక్కు చట్టం సమన్వయ కమిటీ సభ్యులు కోడారి వెంకటేష్, దళిత ఐక్య వేదిక అధ్యక్షులు భట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగా శివలింగం, హమీద్ పాషా, పోతుగంటి సంపత్, చింతకింది వెంకటేశ్వర్లు, బాబు తదితరులు హాజరు కానున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

తుంగతుర్తి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) మండలంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నడంతో ప్రజలు,రైతులు, వ్యవసాయ కూలీలు, ఇటుక బట్టి నిర్మాణ కూలీలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సురేందర్ సూచించారు. శుక్రవారం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుంగతుర్తి మండల కేంద్రంలోని వివిధ గురుకుల పాఠశాలల విద్యార్థులతోపాటు ఇటుక బట్టీల కూలీలకు ఎండాకాలంలో వచ్చే వడదెబ్బలు , మరియు సీజనల్ జ్వరాల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేందర్ మాట్లాడుతూ... 43 డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుతున్నడంతో గ్రామాలలో ప్రజలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకపోవడం మంచిదని, అన్నారు. చెమట ద్వారా నీరు బయటకు ఎక్కువ మొత్తంలో వెళ్లిపోతున్నది కావున ఓ ఆర్ ఎస్, నిమ్మరసం మజ్జిగ కొబ్బరిపాలు త్రాగాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతి ఆశా కార్యకర్త వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు లభిస్తాయని వడదెబ్బ లక్షణాలు వాంతులు, విరేచనాలు, తలనొప్పి, కండ్లు తిరగడం, అలసట తదితర లక్షణాలు ఉంటాయన్నారు.ఎవరికైనా వడదెబ్బ తగిలినట్లయితే వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి గాలి వెలుతురు బాగా తగిలేటట్లు చేసి ప్రథమ చికిత్స చేసిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య, లకావత్ యాదగిరి, గురుకుల పాఠశాల ఆరోగ్య సిబ్బంది సరిత, కళ్యాణి, వసంత, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ సన్నాహక సమావేశాన్ని విజయవంత చేయాలి

- అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు
- వరి ధాన్యం కొనుగోళ్ళలో ఐకెపి నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దు
- తిరుమలగిరిలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్

తుంగతుర్తి ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) రానున్న పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా ఈనెల 14 తారీకు ఆదివారం ఉదయం 10గంటలకు తిరుమలగిరి మండల



కేంద్రంలో నిర్వహించే భువనగిరి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ స్థాయి సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కోరారు. ఈ మేరకు శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. తిరుమలగిరిలో నిర్వహించే సమావేశానికి భువనగిరి పార్లమెంటు కోఆర్డినేటర్, మునుగోడు శాసనసభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. చామల గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పనిచేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. ఈ విషయంలో ఓటర్లను చైతన్య పరచాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగానైతే భారీ మెజార్టీతో నన్ను గెలిపించారో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి అంతకంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నుండి అంచలంచెలుగా ఎదిగిన ఈ నియోజకవర్గ ముద్దుబిడ్డ శాలిగౌరారం వాసి అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని తెలియజేస్తూ, దాని ప్రకారం మనమందరం కలిసికట్టుగా పనిచేసి బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను జిల్లా అధ్యక్షులను ఆదేశించినట్లు తెలిపారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ నియోజకవర్గంలో మొదట 13 కోట్ల రూపాయలు ఈ జీ ఎస్ పనులు చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలో దాదాపు 150 గ్రామపంచాయతీల్లో గాను చిన్న గ్రామ పంచాయతీకి 5లక్షలు, పెద్ద గ్రామ పంచాయతీలకు 10 లక్షల రూపాయలు చొప్పున కేటాయించి సిసి రోడ్ల తో పాటు వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోటా కింద ఎస్ డి ఎఫ్ నిధులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి 10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అందులోనుండి మంచినీటి అవసరాల కోసం ఒక కోటి 75 లక్షల రూపాయలు కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయ సహకారాలతో రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. 365 జాతీయ రహదారి నుండి తుంగతుర్తి మీదుగా రావులపల్లి వరకు 16 కోట్లతో రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేయించి భూమి పూజ చేసి పనులు ప్రారంభించుకున్నామని అందుకు ఆస్పత్రి నిర్మాణంలో జరుగుతున్న పనులే నిదర్శనం అన్నారు.ఇన్ని అభివృద్ధి పనులు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అనసూయ, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు,ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, సంకినేని గోవర్ధన్ రావు, మాధవరావు,మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు రాంబాబు యాదవ్, 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాలకుర్తి రాజయ్య, పెద్ద బోయిన అజయ్, చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, గంగ రాజు యాదవ్, తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి.

సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్.

ఆలేరు, ఏప్రిల్ 12, (9ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు యాదపాక కిష్టయ్య అధ్యక్షతన దళిత కులాల పోరాట సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు పథకాలను ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు పేదలకు 5 లక్షల రూపాయలు, ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. సంక్షేమ పథకాలు 100% అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. ఇప్పటికైనా పేదలకు ఇచ్చిన వాగ్దానాలను సక్రమంగా అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టనున్నట్లు, ఈ



కార్యక్రమానికి దళిత కుల పోరాట సమితి జిల్లా నాయకులు, మండల నాయకులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ఆంజనేయులు, మాటూరి జానమ్మ, జంగా సరళ, చింతల నీలమ్మ,, పోతు ప్రవీణ్, లక్ష్మి, పల్లె శ్రీను, కొరుటూరు శ్రీను, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపియాలి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి: రానున్న పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా నేడు సాయంత్రం 4 గంటలకు దేవరకొండలో సాయి శివ గార్డెన్ లో నిర్వహించే దేవరకొండ నియోజవర్గ స్థాయి పార్లమెంటు సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి కోరారు. దేవరకొండలో నిర్వహించే సమావేశానికి నల్లగొండ పార్లమెంటు ఇంచార్జ్ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కుందూరు జానారెడ్డి ,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘల నాయకులు కార్యకర్తలు పనిచేయాలని పేర్కొన్నారు. కొండమల్లేపల్లి మండలం పరిధిలోని ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.



## న్యాయవాదులు న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్

తుంగతుర్తి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) న్యాయవాదులు న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు లో ఉన్న బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బార్ అసోసియేషన్ సభ్యులకు సెంట్రల్ గవర్నమెంట్ చేసిన( ఐపిసి. సి ర్ పి సి. ఎవిడెన్స్ యాక్ట్) కు సంబంధించిన న్యాయ శాస్త్ర పుస్తకాలను సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బార్ కౌన్సిల్ ద్వారా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి సంక్షేమం ఇన్సూరెన్స్ 41- %ఖ% సి ర్ పి సి గురించి అడ్వకేట్ ప్రొటెక్షన్ గురించి బార్ కౌన్సిల్లో పోరాటం చేశానని



తెలిపారు. అనంతరం తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. తుంగతుర్తిలో కోర్టు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క బార్ కౌన్సిల్ మెంబర్ సందర్శించిన పాపాన పోలేదని అన్నారు. కానీ దుస్స జనార్దన్ తుంగతుర్తి సందర్శించి న్యాయవాదులకు న్యాయ శాస్త్ర పుస్తకాలను అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి, కోశాధికారి బానోతు ప్రతాప్,సహాయ కార్యదర్శి మల్లెపాక రవికుమార్, కార్యవర్గ సభ్యులు వల్లపు అనిల్ కుమార్, వంగాల నాగరాజు,సీనియర్ న్యాయవాదులు కుంభం రణధీర్, టి హరి చరణ్,జిలకర చంద్రమౌళి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దొరకుంట లో విద్యుత్ సరఫరా లో అంతరాయం

కోదాడ టౌన్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) కోదాడ మండల పరిధిలోని దొరకుంట సబ్ స్టేషన్ కు వచ్చే 33కేవి అవుట్ లైన్ల కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికివేత ,మరమత్తుల కారణంగా దొరకుంట ఫీడర్ నెమలిపురి విలేజ్ , దొరకుంట ఏజీయల్, ఇండస్ట్రీయల్ ఫీడర్ల. శనివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఆర్ శ్రీనివాసరావు,ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పైన తెలిపిన ఫీడర్ గ్రామాల వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ విజయానికి చేరికలు నాంది

ఎమ్మెల్యే మందుల, చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

తుంగతుర్తి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ రాజకీయ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని వీరి చేరికలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది అని



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శాలిగౌరారం మండల కేంద్రం చెందిన సుమారు 150 మంది నాయకులు, తుంగతుర్తి మండల పరిధిలోని కేశవపురం మాజీ సర్పంచ్ మిరియాల అనిత జనార్ధన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ అనతి కాలంలోనే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి లోక్సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అనసూయ, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు,ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, సంకినేని గోవర్ధన్ రావు, మాధవరావు,మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు రాంబాబు యాదవ్, 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాలకుర్తి రాజయ్య, పెద్ద బోయిన అజయ్, చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, గంగ రాజు యాదవ్, తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆలేరులో బి ఆర్ ఎస్ సన్నాహక సమావేశం.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి.

ఆలేరు, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి): నేడు ఆలేరు పట్టణంలోని ప్రకాష్ గార్డెన్లో బి ఆర్ ఎస్ గార్డెన్ లో నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలేరు మాజీ ఎమ్మెల్యే కొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. త్వరలో రానున్న పార్లమెంటు ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ అభ్యర్థిత్వానికి మద్దతుగా విస్తృతంగా ప్రచార కార్యక్రమం లో భాగంగా ఆలేరు నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6 గ్యారెంటీ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజులు గడుస్తున్న పథకాల అమలులో విఫలమయ్యారని, పదేళ్ల కాలంలో ఎన్నడూ కానరాని నీటి ఎద్దడి, రైతు బంధు ఇప్పటికీ అందలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికలలో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మండల పార్టీ కార్యదర్శి రచ్చ రామ్ నరసయ్య, ఆర్టిఏ మాజీ సభ్యుడు పంతం కృష్ణ, నాయకులు పత్తి వెంకటేష్, సిరిగిరి విద్యాసాగర్, జల్లి నరసింహులు, బందెల విష్ణు, జింకల రామకృష్ణ, దయ్యాల సంపత్, పూల శ్రవణ్, జింకల భరత్, జూకంటి వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, బింగి రవి తదితరులు ఉన్నారు.

# నేడు బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల కార్యకర్తల సమావేశం



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 కామారెడ్డి జిల్లా కేంద్రంలో నేడు జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశమును నిర్వహిస్తున్నట్లు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల నాయకులుపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులుగా గాలి అనిల్ కుమార్ పోటీ చేస్తున్నారని వారిని భారీ మెజారిటీతో గెలుపించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి,కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు అన్నారం,రెడ్డి పేట,మద్దికుంట, స్కూల్ తండా, జగదాంబ తండాలో కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నారెడ్డి దశరత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచ్ లు ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బొమ్మిడి రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాజాగౌడ్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి

- కష్టపడ్డ ప్రతి కార్యకర్తను ఐదు సంవత్సరాలు గుండెల్లో పెట్టి చూసుకుంటా
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- మండల గ్రామ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్





కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి):- తాడ్వాయి మండల కేంద్రంలోని జహీరాబాద్ పార్లమెంట్ పరిధి ఎల్లారెడ్డి నియోజకవర్గం మండల గ్రామస్థాయి కార్యకర్తల సమావేశం తాడ్వాయి లోని మా గార్డెన్ ఫంక్షన్ హాల్ శుక్రవారం నాడు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ కార్యకర్తలకు నాయకులకు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కర్ ను భారీ మెజారిటీతో గెలిపించలాని కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశాడు. గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, పనిచేసిన కార్యకర్తకు కచ్చితంగా ఐదు సంవత్సరాలు భుజానమోస్తానని తెలిపాడు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బీ బీ పాటిల్ ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఆస్తులు కాపాడుకోవడానికి మళ్లీ బిజెపిలో చేరాడని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతాడని తెలిపాడు. మండల నాయకులు అందరూ గ్రామస్థాయిలో కార్యకర్తలను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎంపీ అభ్యర్థి నీ గెలిపించాలని తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని తెలిపాడు. కార్యకర్తల సమావేశంలో ప్రతి గ్రామం నుంచి బూత్ వైస్ గా ఎలా పనిచేయాలని గ్రామ కార్యకర్తలకు తెలియజేశారు. నాయకులు కార్యకర్తలు బూత్ వైజ్ గా బాధ్యత తీసుకొని ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు వివరిస్తూ గ్రామంలో తిరగాలని తెలిపారు. 25 రోజులు కష్టపడి పని చేయండి ఐదు సంవత్సరాలు గుండెల్లో పెట్టి చూసుకుంటారని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండలం అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల రాజిరెడ్డి, మద్ది మహిందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు, అంబిర్ శ్యామ్ రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, షౌకత్, జంగం రాజు, సీనియర్ నాయకులు , పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా ధాన్యం.. ప్రమాదాలకు గురవుతున్న వైనం



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 : రోడ్డుపై ఇరువైపులా ధాన్యాన్ని ఆరబెడుతూ ఉండడంతో, నిత్యం ప్రయాణించే ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్న వైనం చోటు చేసుకుంటుంది. రెంజల్ మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు పండించిన పంట ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రోడ్డుపై ఇరువైపులా ధాన్యం పోస్తూ ఉండడంతో పాటు పట్టాలపై రాళ్లు ఇతర వాటి ఉంచడంతో ప్రయాణించే ప్రయాణికులకు కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. గత రెండు సంవత్సరాల కిందట రోడ్డుపై దాన్యం పక్కన రాళ్లు ఉంచడంతో రాత్రి సమయంలో వెళ్లే ఓ కానిస్టేబుల్ ప్రమాదానికి గురైన సంఘటన చోటుచేసుకుంది. అలాగే గత సంవత్సరం కూడా మండలంలోని దూపల్లి గ్రామ శివారులో రోడ్డుపై రహదారి సరిగా లేకపోవడంతో రెండు బైకులు ఢీకొని ప్రమాదాలకు గురయ్యారు. ధాన్యం రోడ్డుకు ఒకవైపే ఉంటే ప్రయాణాలకు ఇబ్బంది కాదని ప్రమాదాలు జరగవని ప్రయాణికులు వాపోయారు. దీనిపై అధిక యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రమాద బాధితులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరిన జెడ్పీటీసీ



సిరికొండ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) స్థానిక జెడ్పిటిసి మాలావత్ మాన్ సింగ్ నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ వీడి, కాంగ్రెస్ పార్టీలోకి శుక్రవారం రోజు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో చేరారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జడ్పిటిసి మాన్సింగ్ నాయక్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులే గడుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో ముందుకు దూసుకుపోవడంతో తాను కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పార్టీలోకి ఆకర్షితుడై చేరినట్లు తెలిపారు. రానున్న రోజులలో సిరికొండ మండలం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, ఉమ్మాజీ నరేష్ మాజీ సర్పంచ్ శివాజీ నాయక్, చందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కానూరు జీవితం ప్రజా కళాకారులకు ఆదర్శం



సిరికొండ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) కానూరి వెంకటేశ్వరరావు జీవితం ప్రజా కళాకారులకు ఆదర్శమని అఖిలభారత రైతుకూలి సంఘం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పి .మార్క్స్ అన్నారు. కానూరు 9వ స్మారక సభ ను అరుణోదయ ఆధ్వర్యంలో శుక్రవారం సిరికొండ మండలములోని గడ్కోల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మార్క్స్ మాట్లాడుతూ.. కళ కల కోసం కాదని, ప్రజల కోసమని,తమ జీవితం సాంస్కృతిక రంగానికి అంకితం చేసిన కానూరి స్ఫూర్తిని నేటి కళాకారులు కొనసాగించాలని ఆయన కోరారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ కానూరి రాసిన కళారూపాలు ఇప్పటికీ మర్చిపోలేనివని ఆయన తెలిపారు. శ్రమ నుండి పురుడు పోసుకున్న పాట శ్రామిక వర్గ విముక్తికి ఆయుధంగా మార్చడానికి కానూరి కృషి చేశారని ఆయన అన్నారు. సామాజిక మార్పులో కళాకారుల పాత్ర కీలకమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు నిమ్మల భూమేష్, కృష్ణ, రాములు, శివరాజ్,చిన్న గంగాధర్, అధ్యక్షుడు మల్కి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రుల సేవతోనే స్వర్గం ప్రాప్తిస్తుంది

- వృద్ధాశ్రమాలు లేని సమాజాన్ని రూపొందించాలి
- పూజ్యశ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్





జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 తల్లితండ్రులకు సేవ చేసినప్పుడే స్వర్గం ప్రాప్తిస్తుందని, తల్లిపాదాల కింద స్వర్గం ఉందని, తండ్రి స్వర్గానికి మహాద్వారమని మల్లయ్యగిరి, దేగలమడి ఆశ్రమ పీతాదిపతి, మహాతపస్వీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ అన్నారు. శుక్రవారం జుక్కల్ మండలంలోని లొంగన్ గ్రామంలో శ్రీ విశ్వగురువు మహాత్మ బసవేశ్వర విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రవచనాలు చేశారు. ఎన్ని తీర్థయాత్రలు చేసినా జేరుసలాం వెళ్ళినా, మక్కాకు వెళ్ళినా, ఎన్ని మందిరాలు నిర్మించినా, ఎన్ని దాన ధర్మాలు చేసినా తల్లితండ్రులకు సేవ చేయకపోతే అది వ్యర్థం అన్నారు. కుటుంబలో ఎవరో ఒకరు తల్లితండ్రుల భాధ్యత తీసుకుని వారికి బుక్కెడు బువ్వ పెట్టి పోషించాలని, వారి బాగోగులు చూసుకోవాలని అనాదాశ్రమంలో చేర్పిస్తే వారికి నరకం తప్పదన్నారు. వృద్ధాశ్రమాలు లేని దేశంగా రూపొందించినప్పుడే తల్లితండ్రులకు సేవలు లభిస్తాయన్నారు. మంచి, చెడు అనే రెండే మార్గాలు దేవుడు చూపించాడు, చెడు మార్గంలో నడిస్తే నరకం ప్రాప్తిస్తుందని, మంచి మార్గంలో నడిచిన వారికే స్వర్గం సిద్దిస్తుందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలలో భారతదేశం మాత్రమే ఎంతో విశిష్ఠతను కలిగి ఉందని, సర్వ కులమతాల వారు ఉండడమే కాకుండా సాంస్కృతి, సాంప్రదాయాలు సైతం చాలా గొప్పవి అన్నారు. అందుకే ప్రజలందరూ పాశ్చాత్య సాంస్కృతిని వీడనాడి మన దేశ సంస్కృతిని ఆచరించాలన్నారు. టెక్నాలజీ వెర్రి తలలు వేస్తున్న తరుణంలో సోషల్ మీడియా, సెల్‌ఫోన్లను మంచి కొరకు వినియోగించుకోవాలని, వయస్సులో ఉన్న ఆడ పిల్లలకు సెల్ ఫోన్ నుండి దూరంగా ఉంచాలన్నారు. గతంలో పెద్దలే తమ పిల్లలకు పెళ్ళీళ్ళు నిర్ణయించే వారని టెక్నాలజీ పెరుగుతున్న కొలది ఇప్పుడున్న యువత తమ స్వంత నిర్ణయాలతో వారికి వారే వివాహాలు చేసుకోవడం విడ్డూరంగా మారిందన్నారు. ఇహ లోకం శాశ్వతం కాదని, పరలోకమే శాశ్వతం కాబట్టి ఉన్నన్ని రోజులు కులమతాలకు అతీతంగా బేద భావాలు లేకుండా ఒకరినొకరు పట్టణాలలో, మండలాల్లో,గ్రామాల్లో సోదరభావంగా మెలగాలని, అన్ని మతాలు మంచినే బోధిస్తాయి కాబట్టి ప్రతీ ఒక్కరు ఆయా మతాలలోని మంచిని సేకరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. తాము ఏ విధంగా ఆనందంగా జీవిస్తున్నామో ఇతరులు సైతం అంతే ఆనందంగా జీవించేందుకు తమవంతు కృషిచేయడంతో పాటు అన్నదానాలు చేయడం, ఎంతో కొంత సమయాన్ని ద్కైవ చింతనకు వెచ్చించడం, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం, మందిరాలను శుభ్రపర్చడం, పెద్దలను గౌరవించడం, చిన్నారులను ప్రేమించడం నేర్చుకోవాలన్నారు. ఇతరుల మెప్పు కొరకు భక్తిని ప్రదర్శించకుండా తమ మనస్సుతో భక్తిని ఆచరించాలని, గురువులు ప్రతీ ఒక్కరికి సన్మార్గాన్ని చూపుతారు కాబట్టి గురువుల ఆదేశానుసారం ముందుకు సాగాలన్నారు. ప్రతీ ఒక్కరు జూదం, మద్యం, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్య పరిరక్షణ కొరకు ఎంతో కొంత సమయాన్ని వ్యాయామం కొరకు కేటాయించాలన్నారు. వేరొకరితో చెప్పించుకోకుండా ఆదర్శవంతమైన జీవితం ప్రతీ ఒక్కరు గడిపినప్పుడే ఈ దేశం వసుద్కైక కుటుంబం అవుతుందన్నారు. కేవలం 500 ఓటర్లు ఉన్న లొంగన్ గ్రామంలో భవ్యమైన విశ్వగురు మహాత్మ బసవేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఈ గ్రామస్థుల్లో ఉన్న భక్తిని ఛాటి చెప్తుందన్నారు. ప్రవచనానంతరం స్వామీజీ ప్రజలందరికి దర్శనభాగ్యం కల్పించారు.

# సమతావాది, మానవతావాది, జగజ్యోతి మహాత్మ బసవేశ్వరుడు

- బసవేశ్వరుడిని కొనియాడిన పీఠాధిపతులు
- లొంగన్‌లో అంగరంగ వైభవంగా మహాత్మ బసవేశ్వర విగ్రహవిష్కరణ






జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 మహాత్మ బసవేశ్వరుడు సమతావాది, మానవతావాది, జగజ్యోతి అని మఠాధిపతులు శ్రీసోమాయప్ప శివలింగ శివాచార్య, శ్రీడాక్టర్ బసవలింగ అవధూత, కౌలాస్‌కు చెందిన శ్రీమల్లికార్జున శివచార్య, ఖత్‌గావ్‌కు చెందిన శ్రీమల్లికార్జున శివలింగ స్వామి అన్నారు. శుక్రవారం జుక్కల్ మండలంలోని లొంగన్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిశ్వగురువు మహాత్మ బసవేశ్వర విగ్రహావిష్కరణను జుక్కల్ మాజీ శాసనసభ్యుడు హన్మంత్‌షిండేతో కలిసి విగ్రహవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మఠాధిపతులు మాట్లాడుతూ బసవేశ్వరుడు అందరివాడని, కుల, మతాలకు అతీతంగా నిమ్న జాతులతో కలిసి సహఫంక్తి భోజనం చేసిన శ్రీ బసవేశ్వరునికే దక్కిందన్నారు. ప్రస్థుతం బసవకళ్యాణంలో ప్రతీ నిత్యం 1.96 లక్షల మందికి అన్నదానం జరుగుతుందని, మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఘనత బసవేశ్వరునికే దక్కిందన్నారు. బ్రాహ్మణ కులంలో జన్మించిన ఆయన లింగధారణ చేసి సమాజ సేవకు తమ జీవితాన్ని అంకితం చేశాడని, 3660 వచనాలు చేసిన మహాత్ముడు మంచిని పెంచుతూ, చెడును తుంచుతూ ముందకు సాగారన్నారు. చిన్న గ్రామమైన లొంగన్‌లో బసవేశ్వర విగ్రహం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, గ్రామస్థులకు మఠాధిపతులు అభినందించడమే కాకుండా ఆశీర్వదించారు.

**- ఎంతో కొంత సమయాన్ని ద్కైవ చింతనకు కేటాయించాలి**

**- మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే**

ప్రతీ రోజు ఎంతో కొంత సమయాన్ని ద్కైవ చింతన కొరకు వెచ్చించినప్పుడే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని జుక్కల్ మాజీ శాసనసభ్యుడు హన్మంత్‌షిండే అన్నారు. శుక్రవారం జుక్కల్ మండలంలోని లొంగన్ గ్రామంలో జరిగిన బసవేశ్వర విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. బసవేశ్వరుని విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతీ రోజు పూజలు



చేయాలని, గ్రామస్థులందరూ మంచిని పెంచుతూ చెడును తుంచుతూ ముందుకు సాగాలన్నారు. భక్తి ప్రవచనాలు వినడమే కాకుండా దానిని ఆచరించినప్పుడే జీవితానికి సార్దకత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్‌వార్ వినోద్, రమేష్‌దేశాయి, సదాశివ్‌పటేల్‌తో పాటు అక్షయ్‌పటేల్, విఠప్ప, పండిత్‌రావ్‌పటేల్, నీలుపటేల్, ఏఎంసీ మాజీ చైర్మెన్ నాగనాత్‌పటేల్, సాయాగౌడ్, బస్సీపటేల్, బస్వంతురావ్ షెట్కార్, రాజశేఖర్‌పటేల్, మాధవరావ్ దేశాయి, శివరాజ్‌దేశాయి, శివాజీరావ్‌పాటిల్, సంతోష్ అప్పా, బస్వరాజ్,బొల్లి గంగాధర్,వస్రే రమేష్, విఠల్‌పటేల్, పౌడె గంగాధర్, వాగ్మారే లక్ష్మణ్, దేవిదాస్, వస్రేరాజు, బందుపటేల్, చంద్రకాంత్ సార్, రాజప్ప, ప్రకాష్ తదితరులు పాల్గొనగా శ్రీసోమాయప్ప శివ లింగచార్యతో పాటు మఠాధిపతులందరిని గ్రామస్థులు సన్మానించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు.

# నేడు ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

ఎల్లారెడ్డి ఏప్రిల్- 12(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేపు అనగా శనివారం కాంగ్రెస్



పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలతో ముఖ్య సమావేశాన్ని నిర్వహిస్తుందని ఆపార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా శుక్రవారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో మండల గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

సదాశివనగర్,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) నవభారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎస్సీసెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు బంటు భూమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా జిల్లా ప్రజలందరూ ఘనంగా నిర్వహించాలని కోరారు.

# ఉభయ ఆలయాల బ్రహ్మోత్సవాలకు విరాళాలు సేకరణ



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ రాజరాజేశ్వర ఉభయ ఆలయాల బ్రహ్మోత్సవాలకు భక్తులు విరివిగా విరాళాలు అందించాలని ఆలయ కమిటీ, అభివృద్ధి కమిటీ, విరాళాల కొరకు కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం మేధావిధిగా జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ధన,రూపేనా, వస్తురూపేనా, మరి ఈ విధంగానైనా విరాళాలు అందించే భక్తులు స్వచ్ఛందంగా అందించాలని తెలిపారు.

# రామారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

- మండల అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మా గౌడ్

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 రామారెడ్డి గ్రామ కాంగ్రెస్ కమిటీ



ఆధ్వర్యంలో శనివారం 11 గంటలకు ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో కాంగ్రెస్ అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులకు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్త లు సమావేశానికి తప్పకుండా హాజరై బూత్ కమిటీ ఏర్పాటు చేయుటలో భాగస్వామ్యులై ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతాయుతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఎడారిగా తలపిస్తున్న గోదావరి



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12 :గోదావరి తెలంగాణలోకి నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద ప్రవేశిస్తుంది, ఇక్కడ మంజీర, హరిద్రా నదులు గోదావరిలో కలుస్తుంది. దీనిని త్రివేణి సంగమం అని పిలుస్తారు. గోదావరి నదిలో నీరు లేకపోవడంతో వచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలోని మూగజీవుల కూడా తాగునీరు లేకపోవడంతో, గోదావరి ఎటు చూసిన ఇసుక దిబ్బలతోనే దర్శనమిస్తుంది. నిండుకుండ లాగా ఎప్పుడు కూడా దర్శనమిచ్చే గోదావరి జీవనది తడి ఆరిపోతుంది. రోజురోజుకు ఎడారిలాగా మారిపోతుంది.

# దేవుని మీద బీజేపీ రాజకీయాలు

- కాంగ్రెస్ బీజేపీ లను చిత్తుగా ఓడించాలి
- మాజీ కలెక్టర్ వెంకట్రామరెడ్డి కి అండగా నిలవాలి
- మాజీ మంత్రివర్యులు, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్12:** బీజేపీ అధికారంలోకి వొస్తే అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని మారుస్తా అంటున్నారని, అలాంటి వారికి ఓటుతో బుద్ది చెప్పాలని మాజీ మంత్రివర్యులు, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.. కౌడిపల్లి లో జరిగిన కౌడిపల్లి, చిలిప్ చెడ్ కొల్చారం మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి దేవుని మీద రాజకీయం చేయడం బీజేపీ కె చెల్లిందని, మనం యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవాలయం అద్భుతంగా నిర్మించుకోలేదా అని ఆమె ప్రశ్నించారు.. రఘునందన్ రావు మాయ మాటలు నమ్మని దుబ్బాక ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు. కరెంటు ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు పోతుందని, కేసీఆర్ మాట్లాడుతున్న సమయంలో కరెంట్ పోతే నిలదీయగా బీఆర్ఎస్ సమావేశం ఎక్కడ అయినా అక్కడ కరెంట్ అంతరయంగా లేకుండా చూడాలని అదేశించారన్నారు..6 గ్యారంటీలు బుట్ట దాఖలు అయ్యాయని, కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు..కౌడిపల్లి మండలంలో పార్టీ శ్రేణులకు కొదువ లేదని, మీకు అండగా నిలుస్తామన్నారు.. పోయే వారు పోతారని, ఉన్నవాల్లే నిజమైన కార్యకర్తలని, తాను పార్టీ మారుతారని దుష్ప్రచారం చేస్తున్నారని, కేసీఆర్ అడుగులో అడుగై ముందుకు సాగుతానన్నారు. కలెక్టర్ గా ఉన్నప్పుడు ఎంతోమందికి సహాయం అంధించాడని తెలిపారు....ట్రస్టు ద్వారామీకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

ఆడిన మాట తప్పేవాన్ని కాదని, గెలిచిన నెల రోజుల్లో ట్రస్టు ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటానని నేను చెప్పిన ప్రతి మాటలు రికార్డ్ చేసుకోవాలని పార్టీ శ్రేణులకు మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి పిలుపునిచ్చారు..కలెక్టర్ గా ఖ్యాతి పొందానని, నేడు విద్యావంతుడుగా, సేవకుడిగా మీ ముందుకు వొస్తున్నానని ఆశీర్వదించాలన్నారు.గెలిచిన 9 మాసాల్లో 7 నియోజకవర్గ కేంద్రాలలో ఫంక్షన్ హాళ్లు నిర్మించి, విద్యార్థుల కు కోచింగ్ కేంద్రాలు, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు, మహిళలకు కుట్టు శిక్షణ, స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.నా గెలుపుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు బలం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా మండల అధ్యక్షుడు రామ గౌడ్ కొల్చారం మండల అధ్యక్షుడు గౌర్శంకర్ గుప్తా చిల్పి చెడ్ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి కోడిపల్లి ఎంపిటిసి పురం అధ్యక్షుడు గుంజర ప్రవీణ్ కుమార్ కల్లూరి హరికృష్ణ మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ జిల్లాకు ఆప్షన్ కో ఆప్షన్ మన్సూర్ అలీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కాంతారావు శ్యాంసుందర్ కిషోర్ గౌడ్ సోషల్ మీడియా ప్రతాప్ గౌడ్ ఆంజనేయులు నర్సింలు రవి సాగర్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## బిజెపితోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యం

జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బిబి పటేల్




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో చిలపల్లి కొత్తపేట గ్రామాలకు చెందిన 60 మంది పైగా యువకులు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ ఆధ్వర్యంలో 400కు పైగా పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.. గ్రామాలలో బూత్ స్థాయి వరకు ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు నాయకులు వివరించాలన్నారు.. యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు. బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రీశైలం.. ప్రవీణ్ శ్రీకాంత్ భాస్కర్ రెడ్డి సురేందర్ రెడ్డి సాయి రెడ్డి బాబు నాయక్ మన్నెచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కోటి తలంబ్రాల దీక్ష

* తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న భక్తులు
* భద్రాచలం అందించిన 150కిలోల వడ్లను తలంబ్రాలుగా చేయించి
* రామభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు



**రాయపోల్ /గజ్వేల్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** భద్రాచల సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు అందించాలనే బాధ్యతను గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామారాజుకు ఇచ్చారు. గత నెల రోజుల నుండి కోటి తలంబ్రాల దీక్షను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి లక్ష మంది భాగ స్వాములను చేసి నేటితో కోటి తలంబ్రాల దీక్ష పూర్తి చేశారు.భద్రాచల దేవస్థానం అందజేసిన 150కిలోల గోటి తలంబ్రాలు (వడ్లు) గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి ఇచ్చారు. ఊరు, వాడా, కుల, మతాలకు అతీతంగా, చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా రామనామ స్మరనే లక్ష్యంగా గోటితో వడ్లు ఒలిచి తలంబ్రాలుగా చేసి రామకోటి రామరాజుకు అన్ని గ్రామాల భక్తులు అందజేశారు.మేము భద్రాచలం వెళ్లలేకున్న మేము ఒలిచి ఈ తలంబ్రాలు కల్యాణానికి వెళ్లడం మా అదృష్టం అని భక్తులు కొనియాడారు.ఇలాంటి అదృష్టం మాకు కలుగజేసి రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు తెలిపి మళ్ళీ ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు కోరారు.

## మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా గంధమల్ల యాదగిరి



**సిద్దిపేట ఏప్రిల్12, (ప్రజాజ్యోతి):** మాదిగలు రాజకీయంగా అభివృద్ది చెందాలంటే ఎస్సీ వర్గీకరణ బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చట్ట బద్దత కల్పించాలని మాదిగ రాజకీయ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ - ఎంపీఎస్ ) జాతీయ వ్యవస్థాపకులు బి ఎన్ రమేష్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ సమావేశంలో మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నంగునూర్ మండలం నర్మేటకు చెందిన గంధమల్ల యాదగిరి నియమించారు. ఈ మేరకు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఎన్ . రమేష్ కుమార్ మాదిగ నియమాక పత్రాన్ని యాదగిరికి అందజేశారు. ఈ సందర్బంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ , ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ ల స్ఫూర్తితో ఉద్యమిస్తామని చెప్పారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమాకం అయిన గంధమల్ల యాదగిరి మాట్లాడుతూ మాదిగ రాజకీయ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగలు జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నాపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంపి ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లో చేరిన ప్రవీణ్ గుప్త

**జగదేవపూర్: ప్రజాజ్యోతి:** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్తా శుక్రవారం డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. డిసిసి అధ్యక్షులు నర్సిరెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ మండలంలోని చాలామంది వివిధ పార్టీ యూత్ నాయకులు కాంగ్రెస్ లోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రవీణ్ కుమార్ సేవలను గుర్తించి పార్టీలోకి తీసుకోవడం జరిగిందన్నారు. లోకసభ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో లోకసభ ఎన్నికల్లో అధిక స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, నాయకులు మనోజ్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీఛ రాజకీయాలు మానుకోండి

- మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి



**మర్కూక్ ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి )** గజ్వేల్ లో డబుల్ బెడ్ రూం లబ్ధిదారులను రెచ్చగొడుతు శుక్రవారం కెసిఆర్ ఫామ్ హౌస్ కి పంపి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులకు ఒక్కటే హెచ్చరిక మీరు ఇలాంటి పిచ్చి వేషాలు మానకుంటే మేము కూడా మీ నివాసాల ముందు ధర్నాలు చేపించడం జరుగుతుంది అని హెచ్చరిస్తున్నాం.. గజ్వేల్ లో నిరుపేదలకు కేటాయించిన వాటిలో మల్లన్న సాగర్ నిర్వాసితులు ఉంటున్న విషయం అందరికి తెలిసిందే వారి గృహాలు తొందరగా కం ప్లిట్ చెసి డబుల్ బెడ్ రూం లబ్దిదారులకు న్యాయం చేయాల్సింది పోయి చిల్లర వేషాలు చేయడం తగదు..ఈ విదంగా ఇంకోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే బాగుండదు అన్నారు. చిత్తశుద్ధి ఉంటే 6 గ్యారంటీలను అమలు చేసే పేదలకు న్యాయం చేయాలన్నారు నేటికి కూడా హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన వరి ధాన్యానికి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా క్వింటాలకు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందాలని ఉద్దేశంతో చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిస్తున్నాం.

# దేశ రక్షణకు భాజపాకి మద్దతు తెలిపాలి




* రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం

**గజ్వేల్ /రాయపోల్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** నూట నలభై కోట్ల భారతావని క్షేమంగా ఉండాలి అంటే సెంట్రల్ లో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడాలని రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం గజ్వేల్ అసెంబ్లీ పరిధిలో ఉన్న వర్గల్ మండలం నెంటూరు గ్రామానికి సంబంధించిన వివిధ ఆర్మీ కుటుంబాలను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం పాటు కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి మాధవినేని రఘునందన్ రావు గారిని భారీ మెజార్టీతో గెలిపించుటకై తమ మద్దతు తెలపాలని కోరారు.దానికై మెదక్ పార్లమెంట్ స్థానంలో ఉన్న అన్ని ఆర్మీ జవాన్లుగా పనిచేస్తున్న కుటుంబాలను కలుస్తూ మోదీ గారి నాయకత్వాన్ని బలపరచుటకై మాధవనేని రఘునందన్ రావు ని గెలిపించాలని కోరారు. సైనికుల త్యాగాలతో దేశం ఎంత సురక్షితంగా ఉంటుందో, అలాగే సైనికుల సురక్షిత మోడీ గారి చొరవే అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనుక ఏర్పడితే మళ్లీ బాంబు మోతలతో, కుంభకోణాలతో అంతర్జాతీయంగా భారత్ అబసుపాలు అవుతుందని నీల చంద్రం అన్నారు. డబ్బు సంచులతో ఎలాగైనా ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలను దూసుకోవాలని సంకల్పంతో వస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థిగా వస్తున్న వెంకట్రాంరెడ్డిని చిత్తుగా ఓడించాలని ఆర్మీ కుటుంబాల ద్వారా ప్రజలకి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకరు కులం పేరుతో,మరొకరు ధన బలంతో గెలవాలని చూస్తున్నారని, వారి ఎత్తులను చిత్తు చేయాలని ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్ర పన్నుతున్నరు

* రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బిఆర్ఎ స్ ప్రభుత్వమే
* మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** కాంగ్రెస్, బిజేపీ ఒకటై తెలంగాణలో బిఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్ర పన్నుతున్నరు అన్నారు.మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని కొండ భూదేవి గార్డెన్ లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సిద్దిపేట పట్టణ కార్యకర్తల సమావేశం లో పాల్గొన్నారు . ఈ సందర్బంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది అన్నారు.రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు పని లేదన్నారు.కాంగ్రెస్ మీద కోపం తో బిజెపి కి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందన్నారు. సిద్దిపేట వెటర్నరీ కాలేజ్ ని రద్దుచేసి సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ కు తరలించుకుపోయారన్నారు. బిజెపి తెలంగాణ వ్యతిరేక పార్టీ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎ స్, బిజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి మాట్లాడి ఇప్పుడు బడే మియ అంటుండన్నారు.గులాబీ జెండా కు ప్రాణం పోసింది సిద్దిపేట అన్నారు.ఇంటికి రెండెడ్లు, నిరుద్యోగ భృతి ఇస్తానని, రైలు తెస్తానని అబద్ధాలు చెప్పి ఉప ఎన్నికల్లో రఘునందన్ రావు గెలిచాడు అని మొన్నటి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. సిద్దిపేట ప్రత్యేకతను మరోసారి చాటుదాం అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోహన్ లాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కడవెరుగు మంజుల రాజనర్స్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగ నాగిరెడ్డి , చిన్నా మాజీ సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం , మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్స్, పట్టణ బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీలో ముసలం

* ప్రస్తుత కమిటీలను మార్చి నూతన కమిటీలను ఏర్పాటు చేయాలి.
* కార్యకర్తలను పట్టించుకోని మండల బాధ్యులు.
* బిఆర్ఎస్ పార్టీ నాయకులు గల్వ సందీప్ రెడ్డి,సుంచనకోట మహేష్.

**రాయపోల్ ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** సాధారణ శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం కోల్పోయిన, బీఆర్ఎస్ దుబ్బాకలో మాత్రం 54 వేల మెజార్టీతో గెలుపొందింది. కాగా ఎన్నికలు గడిచి మూడు నెలలు గడవకముందే పార్టీలో ముసలం మొదలైంది.సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న మండల నాయకులు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసమని రాయపోల్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు గల్వ సందీప్ రెడ్డి, చుంచనకోట మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఏ కార్యక్రమం జరిగిన సమాచారం కార్యకర్తలకు ఇవ్వడం లేదని, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండలంలో పర్యటించిన సమాచారం లేకపోవడం కార్యకర్తలలో ఆందోళన కలిగిస్తుందన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీలో పనిచేస్తున్న వారికి అవకాశాలు రావడంలేదని, పదవులు ఉన్నవారే మళ్లీ మళ్లీ పొందుతూ పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి అవకాశం దక్కకుండా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే పట్టుకొమ్మలని కార్యకర్తలు లేనిది ఏ పార్టీ మనుగడ సాధించలేదన్నారు. ఇప్పటికైనా పార్టీలో సుదీర్ఘకాలంగా కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారికి తగిన అవకాశాలను కల్పించాలన్నారు. క్రమశిక్షణతో సుదీర్ఘంగా పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు రాకుండా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్నారని,వారి కారణంగా పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంటే కార్యకర్తలను సమన్వయం చేస్తూ దిశా నిర్దేశం చేస్తూ పార్టీని బలోపేతం చేసే నాయకులు కరవయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కార్యకర్తలు అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేయాలంటే పార్టీలో అసమ్మతి లేకుండా సమన్వయం పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రాబోతున్నాయి కాబట్టి పార్టీ బలోపేతం కోసం అధిష్టానం దిద్దుబాటు చర్యలు గ్రామస్థాయి నుంచి నూతన కమిటీలను ఎన్నుకొని కష్టపడే కార్యకర్తలను గుర్తించి పార్టీ పదవులలో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. రాయపోల్ మండలం బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రామ కమిటీలు మండల కమిటీలను మార్పులు చేసి నూతన కమిటీలు ఎన్నుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇషాక్,నవీన్ స్వామి, నాగరాజు,సందీప్, భాను,రవి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువగర్జన సభను విజయవంతం చేయాలి

* యూత్ నాయకులు సయ్యద్ కలియుద్దీన్.



**దౌల్తాబాద్ /రాయపోల్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** దౌల్తాబాద్ లో నేడు జరిగే దుబ్బాక నియోజకవర్గ యువగర్జన సభను విజయవంతం చేయాలని యూత్ నాయకులు సయ్యద్ కలిలోద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ వి ఆర్ ఆర్ గార్డె న్ లో నేడు నిర్వహించే దుబ్బాక నియోజకవర్గ యువగర్జన సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దుబ్బాక ని యోజకవర్గ యువగర్జన సభకు ముఖ్య అతిథిగా మాజీ మం త్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,దుబ్బాక శాసనసభ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, వెంకట్ రామ్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ యువగర్జన సభ కు దుబ్బాక నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్వి నాయకులు, యూత్ నాయకులు,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గజ్వేల్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



**గజ్వెల్ ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ప్రజ్ఞాపూర్ హరిత హోటల్ నుండి గజ్వేల్ వరకు ప్రధాన రహదారి మీదుగా భారీ బైక్ ర్యాలీ తో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శోభ గార్డెన్ వరకు చేరుకుని అక్కడ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు,మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నీలం మధు ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయం అని అన్నారు.

## గంజాయి అక్రమ రవాణా నిందితులు అరెస్టు

**హుస్నాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణం కరీంనగర్ రోడ్ లో ఉన్న 33 కెవి సబ్ స్టేషన్ వద్ద చుక్క అనిల్, గుగులోతు సంతోష్ నిందితులు గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది హుస్నాబాద్ పోలీసులు కలసి వెళ్లి రైడ్ చేసి పై నిందితులిద్దరినీ పట్టుకొని వారి వద్ద నుండి 1.500 గ్రాముల గంజాయి, టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి ఇద్దరి నిందితులను విచారించగా వీర్ల గడ్డ తండా బుక్య రమేష్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపినారు. కేసు పరిశోధన కొనసాగుతుంది పూర్తి వివరాలు పరిశోధన పూర్తి అయిన తర్వాత తెలియపరచడం జరుగుతుంది. హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ఇద్దరి నిందితులను అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపించడం జరుగుతుంది. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం గంజాయి ఇతర మత్తుపదార్థాలు అసాంఘిక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏ ర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామాలలో, హోటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు, కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు.

## లోక సభ ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రత్యేక వ్యూహం

దశల భారీగా ప్రచార కార్యక్రమాలు
ప్రతి ఓటరును చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ
ఎంపీపీ బాలేశ్వర్ గుప్

యాలాల్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి: చేవెళ్ల లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధించేగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. శుక్రవారం ఈ యాలాల మండల కేంద్రంలో ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎంపీపీ బాలేశ్వర గుప్తా తో కలిసి బీజేపీ పార్టీ




కార్యాలయాన్ని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... స్థానిక నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేసే ఎంపీ అభ్యర్థి విజయంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. గడపగడపకు బిజెపిని ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మోడీ అందరికీ తెలుసు కానీ పార్టీ గుర్తు కొందరికే తెలుసు కాబట్టి పార్టీ గుర్తు ప్రజల మధ్యకు తీసుకెళ్లడం మన ప్రధాన కర్తవమన్నారు. దేశంలో మోడీ నాయకత్వానికి తిరుగు లేదన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి ప్రతి చోటా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగం యాదగిరి ప్రధాన కార్యదర్శిలు అరుణ్ కుమార్ మధు గౌడ్ పోటీ కాశీనాథ్ తదితరు పాల్గొన్నారు. కుమార్ మధు గౌడ్ కాశీనాథ్ తదితరు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం

-ప్రజా సంఘాల పిలుపు

తాండూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి : తాండూర్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల నాయకులు కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,



పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, లు మాట్లాడుతూ ఈ నెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కుల మతాలకు అతీతంగా నిర్వహిద్దామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు మేధావులు, విద్యావంతులు కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని మహనీయుల ఆశలను నెరవేరుద్దమన్నారు. ఇట్టి సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య , విద్యార్థి, నిరుద్యోగ దక్షిణ జేఏసీ నాయకులు అశోక్, అంబేద్కర్ యువజన సంఘం మనీష్ జై భీమ్ విస్తరణ కమిటీ అధ్యక్షులు జై నరేష్ దళిత సేన అధ్యక్షులు రాజ్ కుమార్ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్ సిహెచ్ రవికుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు బలరాం,దాస్ ఎన్టీఆర్ నర్సిమ మాజీ సర్పంచ్ కృష్ణ వెంకటేష్, కోస్గి విజయ్ దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన బిఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ

కొత్తూరు ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను శు



క్రవారం ఆయన నివాసంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

## అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలి

కీసర. ఏప్రిల్. 12(ప్రజా జ్యోతి) మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో మేడ్చల్ అసెంబ్లీ నుంచే అత్యధిక మెజార్టీ సాధించాలని కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కార్యరకర్తలకు సూచించారు. శుక్రవారం కీసర మండల కేంద్రంలోని కేబీఆర్ ఫంక్షన్ హాల్లో ఉమ్మడి కీసర మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఏర్పాటు



చేసిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా సీఎం రేవంత్ రెడ్డి విజయం సాధించారని గుర్తు చేశారు. ఆయన గెలుపులో మేడ్చల్ అసెంబ్లీ నియోజవర్గం కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్నాం కాబట్టి గతం కంటే అధిక మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి సీఎంకు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, కీసర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మునిగిపోతున్న టైటానిక్

- సహచర నాయకులు బిజెపిలోకి రావాలి
- ప్రపంచం గుర్తించిన నాయకుడు నరేంద్ర మోడీ
- 350 సీట్లతో కేంద్రంలో మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తుంది
- లక్ష మెజారిటీతో కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించుకుంటాం
- బిజెపిలో చేరిన వడ్ల నందు

వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్12(ప్రజా జ్యోతి): వికారాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న టైటానిక్ షిప్ లాంటిదని సహచర బిఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరాలని వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు అన్నారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వడ్ల నందు శుక్రవారం వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కూకట్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జాతీయ ఓబీసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ సమక్షంలో తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. అనంతరం వికారాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్కా వికాస్ జరుగుతుందన్నారు. బిజెపి దేశంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి బిజెపిలో చేరడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలుగా ఒకే టిఆర్ఎస్ పార్టీలో కేటీఆర్,కెసిఆర్ నమ్మిన బంటుగా పనిచేసిన తనను గుర్తించలేక పోయిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ



పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, 2018 లోని స్వచ్ఛభారత్ లో భాగంగా కొండాపూర్ కలాన్ తన సొంత గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తే స్వచ్ఛభారత్ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ లో చీమలు పెట్టిన పుట్టలు పాములు అక్రమించినట్లు ఎన్నో రోజులుగా అభివృద్ధి చేసిన పార్టీలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ వచ్చి పార్టీని భ్రష్టు పట్టించారన్నారు. ఆనంద్ ప్రజలను విస్మరించి తన స్వార్థం చూసుకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఓటమిపాలు చేశారని గుర్తు చేశారు. వడ్ల నందు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గానికి అనేక మంచి కార్యక్రమాలు చేసినట్లు, కరోనా సమయంలో గ్రామ గ్రామానికి సానిటైజ్ చేశామని, ప్రజలకు అవసరమగు నిత్యవసర సరుకులను అందజేశామని చెప్పుకొచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో మళ్లీ బిజెపి 350 సీట్లకు పైగా గెలుపొంది అధికారం చేపడుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాన మంత్రి అయ్యే నాయకుడు లేరని, చేవెళ్లలో రంజిత్ రెడ్డి ఓటమికాయమన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గత అసెంబ్లీ ఎన్నికల్లో అనేక ఆరోపణలు చేశారని, దాన కుంభకోణం తదితర విషయాలు ప్రజలకు వివరించి గెలుపొంది, పార్టీ మారిన రంజిత్ రెడ్డికి ఎలా సపోర్ట్ చేశారో వేచి చూడాలని, రంజిత్ రెడ్డిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. వికారాబాద్ లో మాజీ ఎమ్మెల్యే ఆనంద్, చేవెళ్ల పార్లమెంటులో గడ్డం రంజిత్ రెడ్డి రాజకీయ రిటైర్మెంట్ తీసుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని అందులో ఉన్న నాయకులు, యువత బిజెపిలో చేరి మోడీ నాయకత్వానికి మద్దతు తెలపాలన్నారు. మళ్లీ ప్రజలకు అందుబాటులో



ఉండి సేవ చేస్తామని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి బిజెపి వస్తుందని , మాదిగ సామాజిక వర్గం సైతం బిజెపికి సపోర్టుగా ఉన్నారని, మందకృష్ణ మాదిగ బిజెపికే మద్దతు తెలుపుతునట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, రాజు నాయక్, యాదయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కొండాపూర్ కలాన్ సర్పంచ్ పరమేష్, నర్సాపూర్ సర్పంచ్ కురువ చంద్రయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర నాయకులు ఉన్నారు.

## అంబేద్కర్ పోరాటం స్ఫూర్తిదాయకం

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్

చేవెళ్ల ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): నేటి యువతకు అంబేద్కర్ పోరాటం స్ఫూర్తిదాయకమని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లె పల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల



మండలంలోని కౌకుంట్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కరపత్రాన్ని స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... భారతదేశంలోని అసమానతలపై విరోచిత పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. అంబేద్కర్ గారి త్యాగాల పోరాట ఫలితంగా భారత రాజ్యాంగం ద్వారా భారతదేశ ప్రజలకు హక్కులు, రిజర్వేషన్లు కల్పించబడ్డాయి అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమ సమాజమే లక్ష్యంగా ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మొగులయ్య, సెక్రెటరీ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ రవికుమార్, సంఘ సభ్యులు, మల్లేష్,శ్రీకాంత్,మహేందర్, రాఘవేందర్,మాధవ్, మాణిక్యం,ఇంద్ర కుమార్, అవినాష్,చరణ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫరూక్నగర్ ఎంపీపీ ఇద్రిస్ కు కొత్తూరు ఎంపీపీ రంజాన్ శుభాకాంక్షలు

స్వయంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మధుసూద న్ రెడ్డి

కొత్తూరు ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా కొత్తూరు ఎంపీపీ మధుసూదన్ రెడ్డి ఫరూక్నగర్ ఎంపీపీ ఇద్రిస్ కు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇద్రిస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా ఎంపీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..రంజాన్ నెలలో ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్ష చేస్తారని అన్నారు.ముస్లిం సోదరులకు శుభం కలగాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం సోదరులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్టు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగనూరి విశ్వం,తాజా మాజీ సర్పంచులు అంబటి ప్రభాకర్, రవి నాయక్,జయేందర్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ దశరథ్ నాయక్,రవి నాయక్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నిధులతో కేసీఆర్ సోకులు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి): భారతదేశం కోసం బతుకుతున్న యుగ పురుషుడు నరేంద్ర మోడీ మాత్రమే అన్నారు చేవెళ్ల బిజెపి లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఆయన చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలానికి చేరుకుంది.ఈ సందర్భంగా ముచింతల్ గ్రామంలో ప్రజలనుద్దేశించి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.చైనా పాకిస్తాన్ లాంటి శత్రు దేశాల నుండి నరేంద్ర మోడీ దేశాన్ని రక్షిస్తున్నారని ఆయన చెప్పారు. మరో వైపు దేశంలోని నిరుపేదలందర్నీ అభివృద్ధి పథంలో తీసుకొస్తున్న ఘనత కూడా నరేంద్ర మోడీకే దక్కుతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.ముందు దేశం ఆ తర్వాతే కుటుంబం అనే విధానం తో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన చెప్పారు.ఇక కేంద్రంలోని బిజెపి సర్కారు తెలంగాణ అభివృద్ధికి కోట్లాది రూపాయలను అందించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. అయితే ఆ నిధులతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ తన సోకులను జరుపుకున్నారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ నిర్మించానని చెప్పుకుంటున్న రైతు వేదికలు, వైకుంఠ ధామాలు, రోడ్లకు నిధులు మోడీ ప్రభుత్వం ఇచ్చిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు.దేశం కోసం ఎంత చేసిన మోడీని మూడోసారి ప్రధాని పీఠంపై కూర్చో బెట్టాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపై ఉందన్నారు. శంషాబాద్ మండలంలోని ముచింతల, షాపూర్ తండా,మదనపల్లి కొత్త తండా,సంఘీగూడ, బురుజు గడ్డ తండా, శంకరాపూర్, చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ, హమీదుల్లా నగర్, పోశెట్టిగూడ, కొత్తగూడ,బహదూర్ గూడ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రకు మంచి స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిజెపి నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల బిజెపి అధ్యక్షులు వెంకటయ్య ఉపాధ్యక్షులు మహేందర్ సర్పంచ్ సుజాత, పార్టీ నాయకులు కందాల రాజు,కారుకొండ ప్రదీప్, గండు రాజు,కందాల పందు,కావలి జీవన్, లక్ష్మయ్య, శ్రీనివాస్



రెడ్డి,కంద శ్రీను, ప్రశాంత్ తదితర నాయకులు,కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు

శేరిలింగంపల్లి,ఏప్రిల్12(ప్రజాజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్.పూజిత జగదీశ్వర్ గౌడ్,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి.సీత రంజిత్ రెడ్డి, ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్



జేరిపేటి జైపాల్ ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు.శుక్రవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ నందు డివిజన్ నాయకులు,అధ్యక్షులు,యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం, బలగం..

ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి...

కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం బలగమని ఎమ్మెల్సీ పట్నం



మహేందర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల పరిధిలోని పేట్ బషీరాబాద్ లో శుక్రవారం ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యం లో మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తద్వారా పార్టీ విజయం సులభం అవుతుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సునీతా మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో మొత్తం పార్టీని కార్యకర్తలను సమన్వయం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని, సునీత గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్య.క్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్న శివా రెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు , ఎమ్.ఎల్.సీ వెంకట్ బల్మోర్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కిషోర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్అధ్యక్షురాలు లక్ష్మి, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడమ్ సృజన్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, వినయ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి పృథ్వీరాజ్, అభినయ్ ,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాకేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు రాహుల్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

కీసర. ఏప్రిల్. 12(ప్రజా జ్యోతి) చీర్యాల్ శ్రీ స్వామినారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలో మొదటి ఎల్కెజీ, యూకేజీ బ్యాచ్ విద్యార్థులకు శుక్రవారం గ్రాడ్యూయేషన్



డే నిర్వహించారు. పూజ్య సుఖ వల్లబ్ దాస్ జీ స్వామీజీ, పూజ్య హరి వల్లభ స్వామీ జీలు విద్యార్థులకు యూకేజీ కంప్లీషన్ సర్టిఫికెట్లను అందించి ఆశీర్వదించారు. విద్యార్థులు ఆధ్యాత్మిక గీతాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు వంటి పలు కార్యక్రమాలను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ రామచంద్ర, ప్రిన్సిపల్ ప్రసాద్ ప్రైమరీ కోఆర్డినేటర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గెలిచిన సంఘాలకు గుర్తింపు సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి



**గోదావరిఖని, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** సింగరేణి గుర్తింపు ఎన్నికలలో గెలిచిన కార్మిక సంఘాలకు రెండు సంవత్సరాల కాల పరిమితితో రాష్ట్ర అధ్యక్షులు సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలని సి ఐ టి యు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్జీవన్ జి డి కె 2ఇంక్లైన్ లో నూతన పిట్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘాల ఎన్నికలు జరిగి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికి గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా పక్క దారి పట్టించడానికే యాజమాన్యం ప్రయత్నిస్తుందన్నారు. సర్టిఫికెట్ ఇవ్వకపోయినప్పటికీ గుర్తింపు ప్రాతినిధ్య,సంఘాలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటున్నాయని, ఎర్రజెండానే కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గమని నమ్మిన కార్మికులకు ఏ ఐ టి యు సి గుర్తింపు సంఘంగా గెలిచి గుర్తింపు పత్రం తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని అనేక రకాలుగా విమర్శలు చేసినప్పటికి అదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. ప్రశ్నించకపోవడం నాలుగు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలని కోరడం, ఎర్రజెండా పేరు చెప్పుకొని కార్మికుల హక్కులను తాకట్టు పెట్టదని ప్రశ్నించారు, ఇప్పటికైనా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించి ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధపడాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏప్రిల్ నెల మొత్తం సామాజిక ఉద్యమకారులు బిటీ రణదీవి , జ్యోతిబాపూలే, అంబేద్కర్ , జయంతులు జరుగుతున్న సందర్భంగా సామాజిక ఉద్యమాలు కొనసాగిస్తున్న కెవిపిఎస్ లాంటి సంఘాలకు ఆర్థికంగా సహకరించాలని కోరారు. అనంతరం విరాళాలు సేకరించారు. అంతకుముందు నూతన పిట్ సభ్యులందరినీ గని మేనేజర్ కు తుమ్మల రాజారెడ్డి పరిచయం చేశారు. యూనియన్ అర్జి1 ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అర్జి1 కార్యదర్శి మండే శ్రీనివాస్, ఆరేపల్లి రాజమౌళి,ఆసరి మహేష్, కారం సత్తయ్య, పి.శ్రీనివాసరావు,వంగల రాములు, ఏ.శంకరన్న,పి.సమ్మయ్య, కే. కుమార్,భీమా నాయక్, జనార్ధన్,టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రంగాసాగర్ ప్రభుత్వ
# ప్రయిమరీ పాఠశాల గొర్రెల మందకు స్థావరం





**బీరుపూర్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** బీరుపూర్ మండలం రంగాసాగర్ ప్రభుత్వ పాఠశాల మేకలు గొర్రెల మందకు స్తావరమైంది. గత రెండు సంవత్సరాల నుండి బడి పిల్లలు లేకపోవడంతో పాఠశాలకు తాళాలు వేసి మూసివేశారు. అప్పటి నుండి కొందరు వ్యక్తులు ఆసరాగా చేసుకుని మేకల మందకు ఉపయోగించుకుంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్నిసార్లు గ్రామానికి చెందిన ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెల్లిన పెడచెవిన పెడుతున్నారని గ్రామస్తులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల చదువుల నిలయం పరువును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# అవకాశం ఇయ్యండి అభివృద్ధి చేసి చూపిస్తా

- ఎల్లవేళల స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తా
- పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్





**సుల్తానాబాద్ ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి)** అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్లను కలిసి స్థానికంగా వున్న వ్యాపార సముదాయాలను కలియ తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి తనను భారాస అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ఎంపీ అభ్యర్థిగా అవకాశాన్ని కల్పించారని గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు అనేక సేవలందించానని ఈ ప్రాంత కుమ్మరి కుంట వాసుడనని ఉద్యోగరీత్యా గోదావరిఖనిలో పుట్టి పెరిగానని ఇక్కడి సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని గతంలో మంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తాను టూరిస్ట్ అభ్యర్థిని కాదని స్థానిక అభ్యర్థిని ప్రజల కష్టాల్లో భాగస్వామ్యమై వారి బాగోగులు చూసుకుని ఆప్తుడుగా నిలిచి సేవలందిస్తానని అన్నారు ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి అపర కుబేరులని తాను కార్మిక కుటుంబానికి చెందిన వాడనని ప్రజలు తమతో ఉండే నాయకుడిని ఆదరించి అభివానించాలని వేడుకొన్నారు వచ్చిపోయే వారితో సమస్యలు పరిష్కారం కావని స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే వ్యక్తిగా తాను ముందు ఉంటానని అన్నారు అనంతరం వాకర్లను కలిసి పేరుపేరునా పలకరిస్తూ ఓట్లను ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు గారు గతంలో చేపట్టిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసునని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఆలోచన చేయాలని గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం పూర్తిగా విస్మర్సించారని తిరిగి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలంటే బారస అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు అనంతరం స్థానిక కూరగాయల మార్కెట్ తో పాటు పట్టణంలోని పాలు కాలనీలలో ప్రచారం నిర్వహించి రానున్న పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని దాసరి ఉష బాలాజీ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు,సింగిల్ విండో చైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, మోహన్ రావు ,మహిళా ,మాజీ రైతు జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఐల రమేష్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, సతీష్,సీనియర్ నాయకులు సూర శ్యామ్, తిప్పారపు దయాకర్,ములుగూరి అంజయ్యగౌడ్,దీకొండ భూమేష్ ,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మైలారం నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఫక్కీర్ యాదవ్, కొయ్యడ అరుణ్,అన్నేడి మహిపాల్ రెడ్డి ,గౌరవ కౌన్సిలర్ లు గుర్రాల శ్రీనివాస్, బాబు రావు, కూకట్ల గోపి, రెవెల్లి తిరుపతి, గొట్టం మహేష్,పసేడ్ల సంపత్,సీనియర్ నాయకులు బోయిని ముత్యాలు, గెల్లు శ్రీనివాస్,అమ్ముల భూమయ్య, ఎండి సర్వర్, సురేందర్ రెడ్డి, వహీద్,పెగడ పర్శరాములు,రఫీక్, కనవేన సతీష్,బండి సంపత్, నిశాంత్ రెడ్డి, రాంచంద్రారెడ్డి ,గెల్లు మహేందర్,నరేందర్, విజయ్, బైరగోని ప్రభాకర్, ఎల్లారావు, ఏకశీల శ్రీనివాస్, గందే మల్లిఖార్జున్, రాజేందర్,ఎంపీటీసీ శీలం శంకర్,మాజీ సర్పంచ్ లు మోరపల్లి మోహన్ రెడ్డి,శ్రావణ్, తిరుపతి, వెంకటేష్, నాయకులు గట్టు శ్రీనివాస్,ఒజ్జ శ్రీనివాస్, అంజయ్య,ఎరుకొండ రమేష్, తిరుపతి లతోపాటు పెద్ద సంఖ్యలో బారాస పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

– రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్



**పెద్దపల్లి ప్రతినిధి ప్రజా జ్యోతి, ఏప్రిల్ 12:** యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.


## రామాలయ ఆవరణలో
# పారిశుద్ధ్య పనులను చేపట్టిన మున్సిపల్ సిబ్బంది



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి పట్టణంలోని కోదండరామ ఆలయ ఆవరణలో శుక్రవారం పారిశుద్ధ్య పనులను మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని కోదండ రామాలయంలో ఆయా పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 17 న జరిగే శ్రీరామ నవమి పండగ సందర్భంగా ముందస్తుగా శ్రీ కోదండ రామాలయం లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. పండుగ రోజు ఆలయ పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని భక్తులకు ఇబ్బంది ఎలాంటి లేకుండా చూడాలని సిబ్బంది సూచించారు. మిగతా ఆలయాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ముజీబ్ తోపాటుసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో త్రిముఖ పోటీ

- పార్లమెంట్ గెలుపుపై ఎవరిధీమా వారిది – మాలలకే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పెద్దపీట
- పెద్దపల్లి సీటు మార్చి మాదిగలకు ఇవ్వాలని ధర్నా
- దేశంలో మోడీ గాలీ వీస్తోందని పెద్దపల్లి బీజేపీ గెలుస్తుందని గోమాస ధీమా



**పెద్దపల్లి పార్లమెంట్‌లో త్రిముఖ పోరు సాగుతోంది. గెలుపుపై ఎవరిధీమా వారు వ్యకం చేసు కుంటూ ప్రచారంలో దూసుకెళు న్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అందరూ కాంగ్రెస్ ఎంఎల్ఎలే ఉన్నారు. అయినప్పటికీ అక్కడ హోరాహోరీ పోరు కొనసాగనుంది. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, బిఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిజెపి నుండి గోమాస శ్రీనివాస్ బరిలో నిలిచారు. వంశీకృష్ణ రాజకీయ కుటుంబం నుండి వచ్చినప్పటికీ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల వారితో పోల్చితే రాజకీయ అనుభవం మాత్రం తక్కువే. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి కళ్ళముందే కనబడుతోందని, అందులో భాగవే ఎరువుల ఫ్యాక్టరీ అని చెప్పుకుంటూ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ముందుకు సాగుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజలతో మమేకం అవుతూనే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ముందుకు సాగుతున్నారు.**

**పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 11:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజవర్గంలో ప్రస్తుతంలో త్రిముఖ పోటీ కొనసాగుతుంది. గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యకం చేస్తుకుంటూ ప్రచారం దూసుకెళ్తున్నారు. ఇప్పుడు ఈ ఎన్నికలలో అధికార భరోసా ఒకరిది, సెంట్ వెంట్‌పై మరొకరు, సానుభూతి పవనాలపై ఇంకొకరు గెలుస్తామంటూ ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అందరూ కాంగ్రెస్ ఎంఎల్ఎలే ఉన్నారు. 'అధికారంలో ఉంది మా పార్టే..అందరి అండదండలతో భారీ మెజార్టీతో గెలిచి తీరుతా'నని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ చెప్పుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఆయన రాజకీయ కుటుంబం నుండి వచ్చినప్పటికీ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల వారితో పోల్చితే రాజకీయ అనుభం మాత్రవే తక్కువే. మాలలకే కాంగ్రెస్ పెద్దపీట వేస్తుందని ..పెద్దపల్లి సీటు మార్చి మాదిగలకు ఇవ్వాలని ఇటీవలే ధర్నా చేశారు. లేకుంటే మాదిగల ఓట్లు కాంగ్రెస్‌కు పడవని అధిష్ఠానానికి తేల్చిచెప్పారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు, వంశీ కృష్ణను అందరి సహకారంతో మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని అంటున్నారు. బిఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బరిలో నిలిచారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నుంచి పోటీ చేసిన ఆయన ఓటమి చెందారు. కార్మిక లీడర్ అయినా..ఈశ్వర్‌కు పెద్దపల్లి జిల్లాపై మంచి పట్టున్న ..పట్టుకొని ఉంటున్న వ్యక్తిగా పేరుంది. కోల్ బెల్ట్ ఏరియాలో అందరివాడుగా ముద్రపడిన మంచి రాజకీయ నేత..ఎవరి మనసు నొప్పించకుండా మెప్పించేవారని ఆ ప్రాంత ప్రజల్లో చర్చ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారని ఆయనపై సానుభూతి పవనాలు వీస్తున్నాయని అందరి నోటా అదే మాట. బొగ్గు గణీని ప్రాంతాలైన గోదావరిఖని, బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ సెగ్మెంట్లలో కార్మిక లోకమంతా ఈశ్వర్‌కు మద్దతుగా నిలుస్తుందని, ధర్మపురిలో కూడా పూర్తిగా సానుభూతి ఉంటుందని రాజీకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఒకే కుటుంబంలో ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు ఉన్నారని, తనకు ఎంపిగా అవకాశం ఇవ్వాలని కొప్పుల ప్రచారాస్త్రంగా మలిచి ముమ్మరంగా తిరుగుతున్నారు. బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గతంలో పెద్దపల్లి పార్లమెంట్ నుండి ఆనాటి టిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి, వివేక్‌పై ఓటమి చెందారు. తాను ఇప్పటికే ఒకసారి ఓటమి చెందానని, ఇప్పుడు తనకు అ ావకాశం కల్పించాలని ప్రజల ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. 'మీరు కమలంనకు ఓటువేస్తే నేను గెలిచి %ా%మోడీకి ఓటువేస్తా ..మోడీ మళ్ళీ ప్రధాని అవుతారు' అని ఆయన ప్రజలకు వివరిస్తున్నారు. అంతేకాకుండా ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి మన కళ్ళముందే కనబడుతోందని, అందులో భాగవే ఎరువుల ఫ్యాక్టరీ అని చెప్పుకుంటూ ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా దేశంలో మోడీ గాలీ వీస్తోందని ధీమాతో ఉన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజలతో మమేకం అవుతూనే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఏం జరుగుతుందో రిజల్ట్ వచ్చేదాకా వేసి చూడాల్సిందే

### నేడు మంథనిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య
## కార్యకర్తల సమావేశం విజయవంతం చేయండి

మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**మంథని, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)** నేడు ఉదయం 10 గంటలకు మంథని నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖని రోడ్డులోని శివకిరణ్ గార్డెన్స్ లో నిర్వహిస్తామని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ, పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని శాసనసభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంథని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు.

## జన్మదినం సందర్భంగా వికలాంగులకు అన్నదానం



**సుల్తానాబాద్ ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్తలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి జన్మదినం సందర్భంగా శుక్రవారం మానసిక వికలాంగుల పునరవస కేంద్రంలో అల్లం సత్యనారాయణ అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం పట్ల ఎంతో సంతోషంగా ఉంటుందని అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని పునరవస కేంద్రంలో నా జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువ సంకల్పన ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మ రాజ్ కుమార్ దేశెట్టి రమేష్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# ఉచిత నేత్ర వైద్య శిబిరం



**కోరుట్ల ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి:** కోరుట్ల లైన్స్ క్లబ్ మరియు కోటి నవదుర్గ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ గార్ల సహకారంతో రేకుర్తి వైద్యులచే ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 120 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 80 మందికి కంటి ఆపరేషన్ అవసరం కాగా వారిని గుర్తించి బస్సులో వారిని రేకూర్తి కంటి ఆసుపత్రి కి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్ర మోహన్ – రమ్య మరియూ లయన్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్ – రాధిక, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ గంద్ర దిలీప్ రావ్, క్లబ్ నాయకులు ఎలిమిల్ల ఉషా కిరణ్, గుంటుక సురేష్ బాబు, ఎలిశెట్టి భూమరెడ్డి,పడాల నారాయణ గౌడ్, గుంటుక మహేష్, ఎలిమిల్ల రామ్ నారాయణ, కొత్త విద్యా సాగర్ కంటి వైద్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాంబాబు



**మల్యాల, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) :** మల్యాల మండలం రామన్నపేట గ్రామం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు పరిశీలించారు. నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని మరియు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందువల్ల కొనుగోలు కేంద్రాల వద్ద నీటి సౌకర్యం మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి శ్రీనివాస్,సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ స్వామి మరియు సంబంధిత సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామంలోకి కొత్త వ్యక్తులను రానివ్వద్దు : సీఐ సతీష్

మణుగూరు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :
పగిడేరు పంచాయతీ విప్పల గుంపు వలస ఆదివాసి గ్రామంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్ వారి సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం పర్యటించారు. గత నెల రోజులుగా తెలంగాణ సరిహద్దు ఛత్తీస్గడ్ లో జరుగుతున్న మావోయిస్టు కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారం కోసం మణుగూరు పోలీస్



స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటం కొరకు ప్రతిరోజు గ్రామాలను సందర్శిస్తూ గ్రామంలో నివసిస్తున్న ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేసి సాంఘిక శక్తులను కొత్తవారిని గ్రామాల్లోనికి రానీయకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు . గ్రామ ప్రజలకు ఎటువంటి సహాయం కావాలన్నా మణుగూరు పోలీస్ వారిని సంప్రదించాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాల్లో సౌకర్యాలకల్పనకు నిధుల కొరత

నీటి వనరుల ఏర్పాటు,అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఇబ్బందులు

ఏన్కూరు, ప్రజాజ్యోతి ,ఏప్రిల్ 12:
అటవి ప్రాంతాల్లో సౌకర్యాల కల్పనకు నిధుల కొరత అడ్డంకిగా మారింది. వేసవికాలం వచ్చిందంటే అడవి ప్రాంతాల్లో నీటి వనరులు ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నియంత్రణ అనేది అధికారులకు, సిబ్బందికి ఒక సవాలుగా





మారింది.వన్య ప్రాణులు దాహం పూర్తిస్థాయిలో తీర్చాలన్న, అగ్ని ప్రమాదాలను నియంత్రించాలన్న సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. తల్లాడ అటవీ రేంజ్ పరిధిలో తల్లాడ ,ఏన్కూరు ,వియం బంజర ,కల్లూరు, వైరా తదితర మండలాల్లో సుమారు 14 వేల హెక్టార్ల అటవీ ప్రాంతం విస్తరించి ఉన్నది.కనక గిరి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఇది విస్తరించి ఉన్నది వేసవికాలంలో ప్రతి ఏటా అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. వీటిని సకాలంలో నియంత్రించేందుకు సరిపడ ఫైర్ బ్లోయర్స్ ,ఫైర్ ఫైటిగ్ పరికరాలు లేకపోవడంతో జరగాల్సిన నష్టం జరుగుతున్నది.వన్య ప్రాణుల దాహం తీర్చేందుకు నీటి వనరుల ఏర్పాటు కూడా సిబ్బందికి ఇబ్బందిగానే మారింది. నీటి కుంటలను ఏర్పాటు చేసినప్పటికీ వాటిని నింపేందుకు అటవీశాఖ దగ్గర వాటర్ ట్యాంకర్లు కూడా సరిపడ లేవు ,సోలార్ బోర్వెల్స్ కూడా కావాల్సినన్ని లేకపోవడంతో వన్య ప్రాణుల దాహార్తిని పూర్తిస్థాయిలో తీర్చలేక పోతున్నారు .నిధుల కొరత మూలంగా ఈ సమస్యలు ఏర్పడుతున్నాయి .ప్రభుత్వం సరిపడా నిధులు మంజూరు చేసి వన్య ప్రాణుల దాహం తీర్చేందుకు ,అగ్ని ప్రమాదాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## నిర్ణీత గడువులోగా భారత ఆహార సంస్థకు బియ్యాన్ని చేరవేయాలి మిల్లర్లకు అదనపు కలెక్టర్ సూచన

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్12 ప్రజా జ్యోతి.
నిర్దేశిత గడువులోగా రైతుల నుంచి సేకరించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలను





మరాడించి బియ్యంని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ మిల్లర్లను ఆదేశించారు.
శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామం సత్య నారాయణ సిల్కీ రైస్ మిల్, కూసుమంచి మండలం దక్షిణామూర్తి రైస్ మిల్లు, నేలకొండపల్లి మండలం సహస్ర ట్రేడర్స్, ముదిగొండ మండలం శ్రీ సత్య సాయి రైస్ మిల్ లను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ధాన్యము మరాడించి బియ్యంను భారత ఆహార సంస్థకు చేరే విధంగా మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించని మీల్లులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మిల్లుల యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.

# తాటి ముంజ.. భలే మజా....!

-వేసవి తాపానికి ఉపశమనం

-మార్కెట్ లోకి వస్తున్న తాటి ముంజలు...!

-ఆరోగ్యానికి ఎంతో మేలు

**తాటి ముంజలనగానే నోట్లో నీళ్లూరుతామ్... వీటిని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఈమండే ఎండల్లో చల్లని ముంజలు తింటే ఆ మాజానే వేరు. వేసవి తాపానికి ఉపశమనం. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఒకప్పుడు పల్లెల్లో పుష్కలంగా దొరికే తాటి ముంజలు ప్రస్తుతం పట్నాల్లో సైతం లభిస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్ లోకి వచ్చేశామ్. నగరాలు, పట్టణాల్లో రహదారుల వెంబడి కుప్పలు కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. లేత ముంజలు రూ. 20 ఒకటి, ముదిరినవి రూ.25 రెండు చొప్పున విక్రయిస్తున్నారు. ఎండాకాలం వచ్చిందంటే చాలు పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా తెల్ల తెల్ల ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ కనిపిస్తాయి.. నోరూరిస్తాయి... తెలంగాణలో తాటి కల్లు ఎంత ఘనమో, తాటి ముంజలు అంతే ఘనమే. తాటి ముంజలకు అంతర్జాతీయగాను పేరుంది. "ఐస్ ఆపిల్స్" అంటూ ఆపిల్ పండ్లకు సరిసమానమైన స్థానం ఇచ్చారు. తాటి ముంజల్ని తాటికన్నులు అని అంటారు. పోషకాల్లో మేటి అయిన ముంజల ముచ్చట్లు.**

ఇల్లందు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:

**తక్షణ ఎనర్జీ...!**
వేసవి అంటేనే మండే ఎండలు. భానుడి ప్రతాపం నుంచి బయట పడేందుకు రకరకాల దారులు వెతుకుతుంటారు. కడుపులో చల్లచల్లగా ఎం వేద్దామా అని ఎదురు చూస్తుంటారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు ఓ చక్కటి పరిష్కారం తాటి ముంజలు. వీటిలో నీటి శాతం పుష్కలం. నాలుగు ముంజలు గుటుక్కుమనిపిస్తే డీ హైడ్రేషన్ సమస్యే ఉ ఒడదని నిపుణులు తేల్చారు. అదనంగా తక్షణ ఎనర్జీ...!





**తాటి ముంజెల వల్ల మేలు అంతా ఇంతా కాదు.** మన దాహార్తిని తీర్చి, శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. ఎన్నో పోషకాలను అందిస్తాయి. తాటి ముంజల్లో విటమిన్-బి, ఐరన్, కాల్షియం పుష్కలం. వీటిలోని నీరు అధిక బరువు సమస్యను పరిష్కరించడంలో సాయపడుతుంది. వికారం, వాంతులు వంటి లక్షణాలు ఇబ్బంది పెడుతున్నప్పుడు తాటి ముంజల్ని తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కొంతమందికి ఎండాకాలం మొహం మీద పొక్కులు వస్తుంటాయి. ముంజల్ని కనుక తింటే ఆ ఇబ్బంది ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు. తాటి ముంజలకు ఔషదగుణం ఉంది. లివర్ సమస్యలు నియంత్రణలోకి వస్తాయి. వీటిలోని పొటాషియం శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని ఉష్ణోగ్రత తగ్గుముఖం పడుతుంది. జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. ముక్యంగా చిన్న పిల్లలకు, వయసు పైబడిన వారికి ముంజలు మరింత మంచి ఆహారం. పొట్టు తీయకుండా తినాలి..!

చాలా మంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవి చాలా అవసరం. అలాగే ఈ పొట్టు వల్లే శరీరానికి ఎక్కువ చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజల్ని పొట్టు తీయకుండా తింటేనే ఆరోగ్యానికి మంచిది. కొబ్బరిని ఇష్టపడే వారందరూ తాటి ముంజల్ని కూడా ఇష్టపడతారు. దీని రుచి లేత కొబ్బరి మాధుర్యాన్ని తలపిస్తుంది. అలసిన వేళ ముంజలు మహా శక్తినిస్తాయి. ఇంకెందుకు ఆలస్యం చేయకుండా ఈ వేసవిలో తాటి ముంజలను తిని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

## భిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు

భద్రాచలం, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :
ఈరోజు జరిగిన స్థానిక కేకే ఫంక్షన్ హాలు నందు భిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అత్యవసర సమావేశం భిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని మండల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొండిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ భిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భద్రాచలం మండలంలో పెట్టే సమావేశంలో మాకు సమాచారం అందించకుండా, మాకు ఏ విషయం చెప్పకుండా, వారు ఏర్పాటు చేసుకున్న ఏజెంట్లతో పార్టీ కార్యక్రమాలు నడిపిస్తా ఉన్నందున ,దానికి నిరసనగా మేము ఈరోజు ముకుమ్మడిగా భిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.
బి ఆర్ఎస్ పార్టీ రాజీనామా చేసిన వారు మండల ప్రధాన కార్యదర్శిగా కొండిశెట్టి కృష్ణమూర్తి, బీసీ సెల్ మండల అధ్యక్షులు చింతాడి రామకృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు గాది విజయ్, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట్, అభయాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్. రవికుమార్,డైరెక్టర్ ఒగ్గు రమణ, డైరెక్టర్ ఎం వి రమణ, కనకదుర్గమ్మవారి డైరెక్టర్ పొనుగుపాటి సీత మహిళా మండల అధ్యక్షులు జాస్తి గంగా భారతి మాజీ మహిళా మండల అధ్యక్షులు కేతినేని లలిత ,మాజీ ఎంపీటీసీ మానే కమల,మాజీ ఎంపీటీసీ జ్యోతి, మహిళా నాయకులు సాయి కుమారి, అనురాధ, సత్యవేణి,



మైథిలి, బేబీ, శివపార్వతి, రమణ, సలోమి, అన్ని బూత్ కమిటీల ఇన్చార్జిలు, మండల కమిటీ ట్రెజరర్ కూరపాటి ప్రసాద్ రాజు, మోటార్ సైకిల్ యూనియన్ ప్రెసిడెంట్ ప్రతాప్, భాను, బార్బర్ యూనియన్ మాజీ అధ్యక్షులు క్రాంతి కుమార్ ముకుమ్మడు రాజనామ చేస్తున్నట్లుగా తెలియజేయునది.

## పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గిరి డిమాండ్

బోనకల్, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి:
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలని లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రెండు తెలుగు



రాష్ట్రాల్లో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకత్వం 24 మంది పై కుట్ర దేశద్రోహం కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా పాలన అందిస్తామని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మరిచి తమ వర్గ స్వభావం మారదని నిరూపించుకుంది ప్రజలకు ఇచ్చిన హామీలు పై దృష్టి పెట్టకుండా ప్రజా ఉద్యమాలపై నిర్బంధ ఖండను ప్రయోగిస్తుందని గత పాలకుల పాతదారిలోనే నడుస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నమోదైన ఉ.పా కేసులు అన్నిటిని రద్దు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెచ్చిన పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ 1992 ని రాష్ట్రంలో ఎత్తివేయాలని ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగించాలని ఏజెన్సీ గ్రామాల్లో గాలింపు నిత్యం జరుగుతున్న కూబింగు చర్యలు నిలిపేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని ప్రజల్లో బదనాం చేసే విధంగా కొందరు అధికారులు పనిగట్టుకొని నిషేధ పార్టీగా ప్రచారం చేయటాన్ని ఖండిస్తున్నామని గత 55 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.గత నెల రోజుల నుంచి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో తీవ్ర నిర్బంధం కొనసాగుతుందని బూటకపు ఎన్కౌంటర్లు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి వాటిపై న్యాయ విచారణజరిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలు మానుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజల్లో విభజన కు దారిదిస్తుందని దానివల్ల దేశ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విభజన రాజకీయాలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు పి వై ఎల్ జిల్లా నాయకులు పులుసు రవి గోవిందరావు,గోపి సన్నీ బన్నీ నాగేంద్రమ్మ కృష్ణవేణి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా..

అధ్యక్షులు జంగం లక్ష్మణ్ రావు

ఖమ్మం ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి.
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ( %=వస్త్రుం చీశీ%. 227/2010 ) ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా



ఆధ్వర్యంలో ఖమ్మం టౌన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో (%వా%3) అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల ఉద్యోగుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోవడం జరిగినది . కమిటీ ఈ క్రింది విధంగా ఉన్నది. అధ్యక్షులు జంగం లక్ష్మణరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా సురేంద్రబాబు , ప్రధాన కార్యదర్శి రాయల తిరుమలరావు , కోశాధికారి మామిళ్ళ శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు పాలడుగు హరి నారాయణ , కందుకూరి శ్యామ్ కుమార్ , సహాయ కార్యదర్శిలు వల్లూరి కల్పన , బట్టు నాగ పుల్లారావు , మహిళా ప్రతినిధులు ప్రతాపనేని శారద , గుగ్గిళ్ళ అశోక్ రాణి , ప్రచార కార్యదర్శి మాదాసు వెంకటరామారావు , లీగల అడ్వైజర్ పిడమర్తి వెంకటేశ్వర్లు , సమన్వయకర్త ఇనపనూరి సత్య వర్ధన రాజు , గౌరవ సలహాదారులు బీరవల్లి రాంబాబు , ఈ సందర్భంగా అధ్యక్షులు జంగం లక్ష్మణరావు మాట్లాడుతూ.. మా యూనియన్ పాలక కార్య వర్గ సభ్యుల సహకారంతో జిల్లా , రాష్ట్ర స్థాయి అధికారుల తో మాట్లాడి పెండింగ్ లో ఉన్న టువంటి సెర్ప్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు . వాటితో పాటు గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్)లోని అన్ని క్యాడర్ల ఉద్యోగ సంఘాల వారితో చర్చించి జిల్లా స్థాయిలో ఐక్యంగా ఉండే బలమైన జాయింట్ యాక్షన్ కమిటీ (జె ఏ సి) ఏర్పాటు లో కీలక పాత్ర పోషిస్తానని , సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ లో కూడా ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తెస్తామని అలాగే తెలంగాణా గెజిటెడ్ (టి జి ఓ) , నాన్ గెజిటెడ్ (టి యన్ జి ఓ ) ఉద్యోగ సంఘాల సపోర్ట్ తో నేటికీ పెండింగ్ లో ఉన్న ఐ. ఆర్. సాది%శీ%చేదుకు కృషి చేస్తామని పేర్కొన్నారు .

## గురుమూర్తి దంపతులను ఆశీర్వదించిన ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు

తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ మండలంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిగాలి విధులు



నిర్వహిస్తున్న కంభంపాటి గురుమూర్తికి నిఖితతో వివాహం శుక్రవారం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు హాజరైలి నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ లిబీఆర్ఎస్ పార్టీ తల్లడ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ తల్లాడ మండల ఉపాధ్యక్షులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, వాడవల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా అత్యంత మెజార్టీతో గెలిపించాలి

సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి

తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):
ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ అందించాలని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు. శుక్రవారం తల్లాడ మండలం గొల్లగూడెం,





అంజనాపురం తెలగవరం గ్రామాల్లో లో ఉపాధి హామీ కూలీలను, గ్రామ ప్రజలను కలుసుకొని జరగనున్న తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీ సత్తుపల్లి నియోజకవర్గం నుండి అందించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సమస్యలు కూడా తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాము అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర%శీ%లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మంత్రిలు మల్లుబట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర%శీ% లో, జిల్లా లో అభివృద్ధి జరుగుతుంది అని వారికీ ధన్యవాదములు తెలిపారు. అనంతరం కుర్నవల్లి, రామచంద్రపురం గొల్లగూడెం తదితర గ్రామాల్లో పలువురు కుటుంబాలను ఆమె పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల నాయకులు కాపా సుధాకర్, దుండేడి వీరారెడ్డి, గణేషుల రవి, ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, వడ్డే రామారావు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### గత పదేళ్లుగా దేశాభివృద్ధికే

# అంకితమయ్యాం

మొదటిపేజీ తరువాయి..

ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రతిపక్షాలకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందన్న విపక్షాల ఆరోపణలకు గట్టిగా బదులిచ్చారు. అవినీతిపరులపై కఠిన చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ మా చర్యలు కొనసాగుతున్నాయి. కేవలం రాజకీయ నాయకులనే



దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని కొందరు కావాలనే తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈడీదర్యాప్తు చేస్తున్న అవినీతి కేసుల్లో కేవలం 3శాతం వాటికే రాజకీయాలతో సంబంధముంది. మిగతా 97శాతం అవినీతి అధికారులు, నేరగాళ్లకు సంబంధించినవే అని మోదీ వెల్లడించారు. 2014లో తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి నిర్మూలనకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగాల్లో ఇంటర్వ్యూలను రద్దు చేయడం, లబ్దిదారులకు నేరుగా ప్రయోజనాలు అందేలా నేషనల్ సింగిల్ విండో సిస్టమ్‌ను తీసుకురావడం దానిలో భాగమేనని గుర్తుచేశారు. ఈ చర్యలతో గత పదేళ్లలో దాదాపు 10 కోట్ల మంది నకిలీ లబ్దిదారుల పేర్లను తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో రూ.22.75లక్షల కోట్లను తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడినట్లు తెలిపారు. 2014 ముందు ఈడీ అటాచ్ చేసుకున్న ఆస్తులు విలువ రూ.25వేల కోట్లుగా ఉండగా.. గత పదేళ్లలో ఆ మొత్తం రూ.లక్ష కోట్లకు పెరిగిందని మోదీ వెల్లడించారు. 'పోలింగ్ ప్రారంభం కాకముందు నుంచే చాలా మంది ఈవీఎంలపై నిందలు వేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని విపక్షాలకూ తెలుసు. అందుకే చాలా మంది ప్రతిపక్ష నేతలు ప్రచారానికి దూరంగా ఉంటున్నారని మోదీ విమర్శలు గుప్పించారు. త్వరలో జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఆ రోజు ఎంతో దూరంలోలేదని, ప్రజలు తమ ఆకాంక్షలు వారి ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చని వెల్లడించారు. నన్ను నమ్మండి. గత 60 ఏళ్లుగా జమ్మూకశ్మీర్‌ను పట్టి పీడిస్తున్న సమస్యను దూరం చేస్తాను అని వెల్లడించారు. ఉగ్రవాద భయం, రాళ్లదాడులు, సీమాంతర కాల్పులు వంటివి లేకుండా రానున్న లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని హామీ ఇచ్చారు. శుక్రవారం జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. ఉదంపుర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఈ విధంగా స్పందించారు. దశాబ్దాల తర్వాత కశ్మీర్‌లో ఎన్నికలకు ముందు తీవ్రవాదం, బంద్‌లు, రాళ్ల దాడులు, సరిహద్దు ఘర్షణలు వంటి సమస్యలు తలెత్తకపోవడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో చాలా అభివృద్ధి పనులు చేశాం. విపక్షాలకు ఈ ప్రాంతాభివృద్ధిపై పట్టింపులేదు. ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందించే అవకాశం లభించింది. ఐఐఎం, ఐఐటీ వంటి విద్యా సంస్థల ఏర్పాటుకు పునాది పడింది. అవినీతి నిర్మూలన జరిగింది' అని మోదీ పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనేది బీజేపీ తీసుకున్న అతిపెద్ద సాహసోపేత మైన నిర్ణయం. ఇది అందరికీ సమాన రాజ్యాంగ హక్కులను కల్పిస్తుందని అన్నారు. ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ చేప వీడియోపై విమర్శలు వ్యక్తమైన వేళ ప్రధాని మోదీ కూడా తీవ్రంగా స్పందించారు. వసంత నవరాత్రి సమయంలో ఇదేంటని పలువురు భాజపా నేతలు ప్రశ్నించారు. తేజస్వీ యాదవ్ 'సీజనల్ సనాతన వాదని', ఆయన బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. ఈ వీడియోపై ప్రధాని మోదీ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఏం తిన్నా మాకు సమస్య లేదు. కానీ విశ్వాసాలను రెచ్చగొట్టే వారిని నేను వ్యతిరేకిస్తాను. వారు నవరాత్రుల సమయంలో మాంసాహారం తింటారు. ఆ వీడియోలను చూపిస్తూ ప్రజలను ఆటపట్టిస్తారు అని విమర్శించారు. అలాగే అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ గైర్హాజరుకావడాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. రామ మందిరం అనేది భాజపాకు ఎన్నికల అంశం అని కాంగ్రెస్ చెప్తోంది. కానీ అది ఎప్పటికీ ఎన్నికల అంశం కాదని స్పష్టం చేయాలనుకుంటున్నా. భాజపా అనేది లేకముందే ఈ మందిరం కోసం పోరాటం జరిగింది. విదేశీ దురాక్రమణదారులు మన ఆలయాలను ధ్వంసం చేసినప్పుడు.. మతపరమైన ప్రాంతాలను రక్షించుకునేందుకు భారత ప్రజలు పోరాడారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు పెద్దపెద్ద బంగ్లాల్లో ఉంటారు. కానీ రామ్‌లల్లా టెంట్ మార్చే విషయానికి కొచ్చేసరికి వెనుదిరిగారని దుయ్యబట్టారు. బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్‌గా నిలిచిందని ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. నవరాత్రుల సందర్భంగా ఇండియా కూటమి నేతలు మాంసాహారం తీసుకుంటారు. ఇండియా కూటమి భారత సంస్కృతి విస్మరించిన బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోంది. కూటమి నేతలకు ప్రజల మనోభావాలతో పని లేదు. విలువలు పట్టించుకోరు. విభజన రాజకీయాలకు పాల్పడతారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ప్రతిపక్షాలు దూరంగా ఎందుకున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ప్రాణ ప్రతిష్ఠను ఎన్నికల కార్యక్రమంగా అభివర్ణించారు. అయితే రామమందిర పోరాట ఉద్యమం 500 ఏళ్లకుపైనే నడిచిందని ఆ పార్టీకి తెలియదా. తమ బుజ్జగింపు రాజకీయాలను కొనసాగించే క్రమంలో ఇండియా కూటమి నేతలు పెద్ద బంగ్లాలలో నివసించారు. కానీ రామ్‌లల్లాను డేరాకి పరిమితం చేశారు. బీజేపీ రాముడికి ప్రపంచమే అబ్బురపడే గుడిని నిర్మించింది.

# బెంగళూరు రామేశ్వరం కేఫ్ కేసులో పురోగతి

బెంగళూరు,ఏప్రిల్12:

రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఇద్దరు ప్రధాన నిందితులను తాజాగా జాతీయ దర్యాప్తు సంస్థ అదుపులోకి తీసుకుంది. బాంబర్ ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్, సూత్రధారి అబ్దుల్ మతీన్ తాహాను అరెస్టు చేసింది. పేలుడు జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్నవారు అస్సాం, పశ్చిమ్ బెంగాల్‌లో తలదాచుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. నిందితులిద్దరినీ ఓ క్యాప్ పట్టించింది. దానిని కొనడానికి వెళ్లినప్పుడు సీసీటీవీలో రికార్డయిన దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు. వీరు తరచూ సిమ్ కార్డులు మార్చుతూ అండర్‌గ్రౌండ్‌కు వెళ్లేదుకు యత్నించినప్పటికీ.. ఎన్ఐఏ రాడార్ నుంచి వారు తప్పించుకోలేకపోయారు. పేలుడుకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న నిందితుడు మల్నాడు ప్రాంత వాసి అని ఇప్పటికే దర్యాప్తు సంస్థ గుర్తించింది. గతంలో శివనసముద్రం, గుండ్లుపేట, తమిళనాడులోని కృష్ణగిరి అటవీ విభాగంలో కొందరు యువకులకు ఆయుధాల వినియోగంపై శిక్షణ ఇచ్చాడని పేర్కొంది. మార్చిలో బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడ్డారు. ఈ కేసును కర్ణాటక హోంశాఖ ఎన్ఐఏకు అప్పగించింది. నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. అతడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు? బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అనుమానితులను విచారించారు. బాంబర్ కెఫేలో అనుమానాస్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడపెట్టి హడావుడిగా వెళ్లినట్లు సీసీ కెమెరా చిత్రాల ద్వారా గుర్తించారు. ఈ క్రమంలో ఐదు కిలోమీటర్ల పరిధిలోని వందల కొద్దీ సీసీ కెమెరాల దృశ్యాలను విశ్లేషించారు. టోపీ ధరించిన వ్యక్తి నోటికి మాస్కు కట్టుకుని నల్లబూట్లు, అదే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. దీంతో టోపీ ఆధారంగా పోలీసులు వేట మొదలుపెట్టడంతో.. వారు కొనుగోలు చేస్తున్నప్పటి దృశ్యాలు దర్యాప్తు బృందం చేతికి చిక్కాయి. దీంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేద్దాం

- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ ప్రయోజనాలను సాధించుకుందాం
- నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ మన అందరివాడు
- అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- గెలుపు కోసం పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి): అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా భావించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగించిందని నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల్లో సమస్యల సంక్షోభం నెలకొందని మాజీ మంత్రి రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బొంగులూరులోని ప్రమిద ఫంక్షన్ హాల్ లో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో కేటీఆర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలను కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంపై కెసిఆర్ కు అమితమైన ప్రేమ





ఉండడం వల్లే బీసీ సామాజిక వర్గానికి ఎంపీ అభ్యర్థి స్థానాన్ని కేటాయించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు సాయం, మహిళలకు 2500, పేదింటి పెళ్లిలకు తులం బంగారం ఇలా ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చకపోగా కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, సాగు, తాగునీరు ఇతర సమస్యలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలుగు నెలలుగా రెండు లక్షల రుణమాఫీ పత్తా లేదని రుణమాఫీ పై నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా నియోజకవర్గంలో ఫాక్స్ కాన్ కంపెనీ ఏప్రిల్ లో ప్రారంభం కావాల్సి ఉండగా పరిస్థితులు ఏమయ్యాయో తెలియని పరిస్థితి ఉ ందన్నారు. బిజెపి ప్రభుత్వం 10 ఏళ్లలో నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని పైపెచ్చు బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. బిజెపి పార్టీ.. రామున్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తుందని రాముడు అందరివాడని రాముడిని మొక్కదాం అన్నారు. అమలుకు సాధ్యం కాని కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని క్యామ మల్లేష్ అందరివాడని బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థిని పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసి ప్రజలంతా టిఆర్ఎస్ పార్టీకే ఓటు వేసేలా సన్నద్ధం చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి , సత్తు వెంకటరమణారెడ్డి, దండెం రాంరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, ఎంపిపి కృపేష్ , జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ , ఏర్పుల చంద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు , రమేష్ గౌడ్ , కిషన్ గౌడ్ , చీరాల రమేష్ , ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, జెర్కొని రాజు, బద్రీనాథ్ గుప్తా నిట్టు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య

# ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

ఓ సంచలన కథనాన్ని ప్రచురించిది. ఈ విషయాన్ని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలా ఖమేనీ సలహాదారు వెల్లడించినట్లు అందులో తెలిపింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ పై ప్రత్యక్ష దాడి చేస్తే ఎదురయ్యే పర్యవసానాలపై చర్చలు ఇరాన్ చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ పై ఏ తరహాలో దాడులు చేయాలి, ఏఏ ప్రాంతాలపై దాడులు చేయాలి, ఏ సమయంలో దాడులు చేయాలనే పూర్తి ప్లాన్ ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలా ఖమేనీ ఎదుట రెడీగా ఉన్నట్లు వెల్లడించింది. దీంతో ప్రపంచ దేశాలు ఇరాన్ తీసుకున్న నిర్ణయానికి ఒక్కసారిగా షాక్ కి గురయ్యారు. ఇరాన్ తీసుకున్న నిర్ణయంతో మరోసారి మిడిల్ ఈస్ట్ లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. దీంతో భారత్ అప్రమత్తమైంది. ఇరాన్, ఇజ్రాయెల్ కు భారతీయులు ప్రయాణించవద్దని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ సూచనలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ప్రజలు ఈ సూచనలు పాటించాలని తెలిపింది. ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ లో నివసిస్తున్న భారతీయ పౌరులు సమీపంలోని భారత రాయబార కార్యలయాలను సంప్రదించాలని కోరింది. అక్కడి కార్యాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించింది. అత్యవసరమైతే తప్పితే ఇరు దేశాల్లోని భారతీయులు భయటకు వెళ్లవద్దని హెచ్చిరించింది. మరో అమెరికా కూడా అప్రమత్తమై పలు చర్యలు చేపడుతోంది.



# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై ఐరాసా కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

నేలమట్టం అయ్యాయి. అనేక మంది నిరాశ్రయులయ్యారు. ఇంకోవైపు ప్రపంచ దేశాలు, ఐక్య రాజ్య సమితి విజ్ఞప్తి చేసినా యుద్ధం మాత్రం ఆగలేదు. నిరాంతరాయంగా బాంబు దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో స్విట్జర్లాండ్‌లో అత్యున్నత స్థాయి సమావేశం జరగనుంది. ఈ



సమావేశానికి హాజరు కావాల్సిందిగా భారత్‌ను ఆహ్వానించింది. ఈ భేటీలో ప్రధానంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి చర్చించనున్నారు.ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పే లక్ష్యంతో స్విట్జర్లాండ్‌లో ఉన్నత స్థాయి అంతర్జాతీయ సదస్సు జరుగుతోంది. ఈ సమావేశానికి భారత్‌ను ఆహ్వానించారు. ఇటలీలో జరుగుతున్న %+%7 సమ్మిట్‌కు భారతదేశంతో సహా ప్రధాన గ్లోబల్ సౌత్ దేశాల నాయకులు ఆహ్వానింపబడ్డారు. ఈ సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్‌కు ఉక్రెయిన్-రష్యాతో మంచి సంబంధాలు ఉన్నాయి. మొదటి నుంచి ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని భారత్ వ్యతిరేకిస్తోంది. ఇక తాజాగా జరుగుతున్న సమావేశంలో భారత్ ఎలా స్పందిస్తుందో చూడాలి. మొత్తం ఈ సదస్సుకు 120 దేశాలు హాజరుకానున్నాయి. జూన్ 15-16 తేదీల్లో ఈ భేటీ జరగనుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఇందుకోసం ఒ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. చైనా, భారత్ సహా అనేక దేశాలు హాజరుకానున్నాయి. కానీ రష్యాకు మాత్రం ఆహ్వానం లేనట్లుగా తెలుస్తోంది. ఇటీవల ప్రధాని మోడీ కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడితో ఫోన్‌లో సంభాషించారు. మరోవైపు జూన్ 4నే ఎన్నికల ఫలితాలు వెలువడ నున్నాయి. ఇక మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని మోడీ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మోడీనే స్వయంగా ఈ సమావేశానికి హాజరవుతారని తెలుస్తోంది. అలాగే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా హాజరవుతారని సమాచారం. దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు.

### కవితకు మరోమారు

# చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

కవితే రూ. 100 కోట్లు చెల్లించినట్లు సీబీఐ కస్టడీ రిపోర్ట్‌లో తెలిపింది. కవిత జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు చెల్లించినట్లు పేర్కొంది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు కస్టడీ రిపోర్ట్‌లో సీబీఐ అధికారులు పేర్కొన్నారు. అసలు భూమే లేకుండా వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించారంది. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్ పై వాదనలు విన్న కోర్టు కాసేపట్లో తీర్పు వెల్లడించనుంది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐకి



అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆమె తరఫు లాయర్ విక్రమ్ చౌదరి ఈ నెల 6న కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణపై స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీబీఐ తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన కోర్టు పిటిషన్ ను కొట్టేసింది. కవితకు మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీ విధిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఏప్రిల్ 15వ తేదీ వరకు సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఏప్రిల్ 15న ఉదయం 10 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఢిల్లీ కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరగా.. కేవలం మూడు రోజుల కస్టడీకి మాత్రమే కోర్టు అనుమతించింది. ఈ క్రమంలో కవితను రౌజ్ అవెన్యూ కోర్టు నుంచి సీబీఐ ప్రధాన కార్యాలయానికి అధికారులు తరలించనున్నారు. శుక్రవారం నుంచే మూడు రోజుల పాటు కవితను సీబీఐ విచారించనుంది. లిక్కర్ కేసులో కవిత పాత్ర, వంద కోట్ల ముడుపుల వ్యవహారం, సౌత్ గ్రూప్, భూముల వ్యవహారంపై కవితను సీబీఐ విచారణ చేయనుంది. మరోవైపు ఈ కేసులో మాజీ ఆడిటర్ బుచ్చిబాబు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా, ఆయన వాట్సప్‌లో చేసిన డేటాకు అనుగుణంగా కవిత విచారణ సాగబోతోంది. ఈ కేసులో అప్రూవల్‌గా మారిన అనేక మంది ఇచ్చిన ఆధారాల ద్వారానే విచారణ కొనసాగనుంది. ఇటీవల పది రోజుల పాటు ఈడీ కస్టడీలోకి తీసుకుని విచారించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసుకు సంబంధించి కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు పలు అంశాలపై కవితను సీబీఐ విచారించనుంది. ఈ కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేయనుంది. కస్టడీ అనంతరం కోర్టు ముందు సీబీఐ ఏయే అంశాలను ప్రస్తావిస్తుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

### దేశం బాగుండాలంటే మోడీని

# గెలిపించాలి

మొదటిపేజీ తరువాయి..

రామ మందిర నిర్మాణం జరిగిందన్నారు. 500 వందల ఏళ్లుగా రాముడు గుడిసెలోనే ఉన్నాడని.. స్వాత్యంత్రం వచ్చాక కూడా ఎవరు రాముడి గుడిని కట్టలేదన్నారు. మోడీ లేకపోతే దేశంలో అవినీతి, మజ్లిస్ గుండాయిజం, అరాచకాలు పెరుగుతాయని ఆయన అన్నారు. దేశం బాగుండాలంటే మోడీని గెలిపించాలన్నారు. గెలిపించాలని మిమ్మల్ని అందరిని కోరుతున్నామని ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మజ్లిస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు ఎవరు అభివృద్ధిని ఆపిన ఆగదు.. తాను అభివృద్ధి చేస్తానని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. కిషన్ రెడ్డి ఈ నెల 19న నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరుకానున్నారు. ఈనెల 18న సాయంత్రం ఆయన హైదరాబాద్ కు రానున్నారు. కిషన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం.. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సమావేశంలో పాల్గొననున్నారు రాజ్ నాథ్ సింగ్. ఇదిలా ఉంటే.. ఈ నెల 21న రాష్ట్రానికి మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ రానున్నారు. మెదక్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గాల్లో యాదవ సంఘాలతో ఆయన భేటీ కానున్నారు. ఇదిలా ఉంటే.. కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తన పేరును ప్రకటించిన నాటి నుంచే.. ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే తన నియోజకవర్గం మొత్తాన్ని ఓ దఫా చుట్టేశారు. కేంద్రంలో పదేళ్ల పాలనలో తాము చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇళ్లుళ్లు తిరుగుతున్నారు. అదే సమయంలో.. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పాలన వైఫల్యాలు, కాంగ్రెస్ హామీలను వివరిస్తూ



ప్రజల ముందుకెళ్తున్నారు. దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న మోడీ వేవ్ తెలంగాణలో పార్టీకి గణనీయ స్థానాలు సాధించిపెడుతుందని కమలం శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మీ పార్టీ మాట తప్పింది..

మొదటిపేజీ తరువాయి..

పేదలకు మోడీ అన్నం పెడుతున్నందుకు.. కరోనా వ్యాక్సిన్ ఇచ్చినందుకు దీక్ష చేస్తారా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో అన్న వర్గాలను దగా చేసినప్పుడు ఒక్కనాడు కూడా దీక్ష ఎందుకు చేయలేదని ప్రశ్నలు గుప్పించారు. వడ్ల కుప్పలపై రైతులు గుండెపగలి చస్తుంటే.. ఎందుకు దీక్ష చేయలేదని అడిగారు. వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చిన తర్వాతే కొనుగోలు



చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస ధరకు వడ్లను కొంటారా? లేదా? అంటూ ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఎందుకు ఇవ్వడం లేదని.. వడ్ల కొనుగోలుపై ప్రభుత్వం ఎందుకు సమీక్ష జరపడం లేదని అడిగారు. బీఆర్ఎస్ పాలనలో వడ్ల కొనుగోలుపై అరిగోస పడ్డ రైతులకు అండగా నిలిచింది తామేనని పేర్కొన్నారు. ప్రధాని అభ్యర్థి తెలియని కూటమికి ఎలా ఓటేస్తారని ప్రశ్నించారు. నిధులు తెచ్చి అభివృద్ధి నేను చేస్తుంటే%ోా% మీరు ప్రచారం చేసుకుంటారా అని బండి సంజయ్ అన్నారు. అభ్యర్థే దొరకని కాంగ్రెస్, అపర మేధావి కలిసి తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967